జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 347 విశాఖపట్నం సోమవారం 14 ఆగష్టు 2023 8 పేజీలు వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్టీ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

ఏపీ రాజకీయాల్లో...

# ఎమోషనల్ మైండ్‌గేమ్..

## సెంటిమెంట్ పాలిటిక్స్ మొదలుపెట్టిన ప్రధాన పార్టీలు..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎమోషనల్ మైండ్‌గేమ్ ఓ రేంజ్‌లో జరుగుతోంది. సెంటిమెంటే ప్రధాన పాలిటిక్స్ మొదలుపెట్టాయి అధికార–విపక్షాలు. జనసేన కూడా సెంటిమెంట్ రూట్‌లోనే వెళుతోందా? మూడో విడత యాత్రలో భాగంగా విశాఖలో తిరుగుతున్న వారాహి రథం.. ఎక్కడెక్కడ ఆగుతోంది..? పెందుర్తిలో పవన్ ఇచ్చిన స్టేట్‌మెంట్.. భావోద్వేగాలపై ప్రభావం చూపబోతోందా? ఆయన మాటలతోనే మొదలైన వాలంటీర్ల వివాదం.. ఇప్పుడు కొత్తగా ఏ టర్న్ తీసుకోబోతోంది? ఇంతకూ పవన్ అంత ఎమోషనల్ స్టేట్‌మెంట్ ఏమిచ్చారు?వారాహి రెండో విడత యాత్రలోనే వాలంటీర్ల వ్యవస్థపై యుద్ధం ప్రకటించిన పవన్‌కల్యాణ్ మూడో విడతలో ఆ యుద్దాన్ని పెద్దగా చేశారు. విమర్శలకు పదును పెంచేశారు. పెందుర్తి నియోజకవర్గంలో వాలంటీర్ చేతిలో హత్యకు గురైన వరలక్ష్మి కుటుంబీకుల్ని పరామర్శించే క్రమంలో వాలంటీర్ల వ్యవస్థపై సీరియస్ కామెంట్లు చేశారు పవన్. సినిమాల్లో చూపించే దండుపాళ్యం బ్యాచ్‌కీ వాలంటీర్లకు తేడా లేదని, ఒంటరి మహిళల గొంతు గోస్తున్నారని ఆరోపించారు. వీళ్లు చేసే నేరాలన్నిటికీ ప్రభుత్వమే కారణం అనేది తమ అభిమతం కాదని, లోపాలుంటే సరిదిద్దాల్సిన జగన్ సర్కార్ నిర్లక్ష్యం వహించడం వల్లే తాను ఉద్యమిస్తున్నానని చెప్పారు. గ్రీనరీని, పర్యాటకాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని, కొండల్ని తవ్వి ఇళ్లు కట్టుకోవడం ఏం సంప్రదాయమని పవన్ అడిగిన ప్రశ్నలకు అధికారపక్షం నుంచి కౌంటర్లు పడుతూనే ఉన్నాయి. మీ ఇళ్లున్న బంజారాహిల్స్, జూబ్లీ హిల్స్ కొండలు కావా అనేది రూలింగ్ పార్టీ ఎదురుప్రశ్న. రిషికొండ భూముల వివాదం కొనసాగుతుండగానే.. మూడో రోజు యాత్రలో విశాఖలోనే మరో భూవివాదాన్ని బైటి ప్రపంచానికి చూపెట్టే ప్రయత్నించారు పవన్. ఇలా.. అదరగొట్టే ఎమోషన్స్‌తో హాట్‌హాట్‌గా సాగింది పవన్ వారాహి మూడో దశ– మూడో రోజు యాత్ర. వాలంటీర్ల వ్యవస్థను మళ్లీ టార్గెట్ చేయడం, స్థానిక ప్రజా ప్రతినిధులపై విమర్శలకు దిగడం ద్వారా.. జగన్ సర్కార్ మీద దాడిని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్తున్నారు పవన్.

### రిషికొండపై నిర్మిస్తున్నది సెక్రటేరియట్ కాదు

విశాఖపట్నం:విశాఖపట్నంలోని రిషికొండపై చేపడుతున్న నిర్మాణాలపై వైఎస్సార్‌సీపీ క్లారిటీ ఇచ్చింది. రిషికొండపై సెక్రటేరియట్ నిర్మాణం చేపడుతున్నట్లు శనివారం రాత్రి ట్వీట్ చేసిన వైసీపీ.. తీవ్ర విమర్శలు రావడంతో ఆదివారం మరో ట్వీట్ చేసింది. అక్కడ నిర్మిస్తున్నది సచివాలయం కాదని, కేవలం ప్రభుత్వ నిర్మాణాలు మాత్రమేనని చెప్పింది. "ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు విశాఖను పరిపాలనా రాజధానిగా వైఎస్ జగన్ ప్రకటించారు. రిషికొండపై సెక్రటేరియట్ నిర్మాణం చేపడుతున్నారు" అని నిన్న ఓ ట్వీట్‌లో ప్రస్తావించింది. అయితే ఆ తర్వాత ఆ ట్వీట్‌ను తొలగించింది.

### జగన్ ప్రభుత్వ విధానం చూసి

## పరిశ్రమలు పారిపోతున్నాయి: నారా లోకేష్



అమరావతి: ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై టీడీపీ యువనేత నారా లోకేష్ విమర్శలు గుప్పించారు. "అమరావతి రైతులను లాఠీలతో కొట్టించాడు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలను వైసీపీ మోసం చేస్తుంది. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ ఏర్పడింది. ఎన్నికల టైంలో అమరావతే రాజధానిగా కొనసాగిస్తానని అబద్ధాలు ప్రచారం చేయించారు. రాష్ట్రంలో పెరుగుతున్న క్రైం రేట్ చూస్తే బాధ వేస్తుంది. జగన్ ప్రభుత్వ విధానం చూసి రాష్ట్ర నుంచి పరిశ్రమలు పారిపోతున్నాయి. నాతో ఐటీ శాఖలో చేసిన ఉద్యోగి ఆవేదనతో మెసేజ్ చేశారు. టీడీపీ వచ్చిన తరువాత అయినా పెట్టుబడులు పెట్టడానికి వస్తారా అని ప్రశ్నించారు. కులమతాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. కులామా హైదరాబాద్ లో ఎకరం 100కోట్లు చేసింది. మతమా కర్నాటకా కీ పోక్స్కాన్ కంపెనీని తీసుకెళ్లింది. హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తే కట్టుబట్టలతో పంపించారు." అని లోకేష్ మండిపడ్డారు. "5 కోట్ల ఆంధ్రులు, జగన్, ప్రధాని మోడీతో జై అమరావతి అనిపించిన వ్యక్తి చంద్రబాబు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అంటే అందరూ సంతోషించారు. 13 జిల్లాల అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించిన వ్యక్తి చంద్రబాబు. అమరావతితో పాటు రాయలసీమ, ఉత్తరాంధ్రని చంద్రబాబు అభివృద్ధి చేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్రకి వచ్చిన విధంగా అమరావతికి ప్రైవేట్ కంపెనీలు రాలేదు. కానీ ఏ రోజు అమరావతి రైతులు ప్రశ్నించలేదూ." అని లోకేష్ అన్నారు.

# మోదీ డ్రామా కంపెనీలో చేరడం మేలు : మల్లికార్జున్ ఖర్గే



రాయ్‌పూర్ : ప్రధాని నరేంద్ర మోదీతో పాటు బీజేపీ లక్ష్యంగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. చత్తీస్‌గఢ్‌లోని జంజ్గిర్–చంపా జిల్లాలో జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ కాషాయ పార్టీపై విరుచుకుపడ్డారు. ప్రజలకు ఎలాంటి మేలు చేయని మోదీ తామే అన్నీ చేశామని ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రధాని పార్లమెంట్‌లో కూర్చునే బదులు డ్రామా కంపెనీలో చేరాలని హితవు పలికారు. రెండు నెలలుగా మణిపూర్ భగ్గుమంటుంటే ఈశాన్య రాష్ట్రంపై నోరు మెదపని మోదీ నెహ్రూజీపై సెటైర్లు వేస్తారని మండిపడ్డారు. మోదీ అన్నీ తానే చేశానని చెప్పుకుంటాడని, చత్తీస్‌గఢ్‌లో విద్యుత్, స్కూళ్లు మోదీ ప్రధాని అయ్యాకే వచ్చాయా అని ఖర్గే ప్రశ్నించారు. తాము ఏర్పాటు చేసిన స్కూళ్లలో మోదీ, అమిత్ షా చదువుకున్నారని, వారేమైనా లండన్, ఆక్స్‌ఫర్డ్‌లో చదివారా అని నిలదీశారు. గత 70 ఏండ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని వారు ప్రశ్నిస్తారని, దేశంలో ప్రతి ఒక్కటీ తామే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని, ఎన్నో నిర్మాణాలు చేపట్టామని ఖర్గే చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ చేసిన పనులను బీజేపీ తమ ఘనతగా చెప్పుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని మండిపడ్డారు. చైనా యుద్ధం గురించి పదేపదే ప్రస్తావించే బీజేపీ పాకిస్తాన్‌ను ఇందిరాగాంధీ రెండుగా విభజించిన విషయాన్ని విస్మరిస్తారని అన్నారు. కాషాయ పాలకులు ఓ పక్షిని కూడా వేటాడలేరని, ఇందిరా గాంధీ చొరవతో ఏర్పడిన బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామిక ప్రభుత్వాలు ఏలుబడిలో ఉన్న విషయాన్ని గుర్తెరగాలన్నారు.

క్లైమాక్స్ దశకు చేరిన భారత

# 'గగన్ యాన్' ప్రిపరేషన్..

### ఇస్రో చేపట్టిన పారాచ్యూట్ టెస్ట్ విజయవంతం..



నెల్లూరు, ఆగస్టు 13: చంద్రయాన్ 3 తర్వాత భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రయోగం గగన్ యాన్.. ఇస్రో చేపట్టనున్న తొలి మానవ సహిత ప్రయోగం కూడా ఇది.. ఇస్రో ముందుగా తలపెట్టినట్టుగా జరిగి ఉంటే 2022 లోనే గగన్ యాన్ ప్రయోగం పూర్తి కావాల్సి ఉంది.. కానీ కరోనా కారణంగా ఇస్రో క్యాలెండర్ పూర్తిగా అస్తవ్యస్తం అయింది.. ఈ క్రమంలో రెండేళ్ల ఆలస్యంగా 2024 లో ప్రయోగం జరగనుంది.. ఇందు కోసం ఇస్రో ముందస్తు ప్రక్రియను వేగవంతం చేసింది.. ఈ ప్రయోగం కోసం ముగ్గురు వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళతారు.. నిర్దేశిత కక్ష్యలో మూడు రోజుల పాటు ప్రయోగం అనంతరం తిరిగి భూమి మీదకు వస్తారు.. అంతరిక్షంలోకి వెళ్లనున్న ఆ ముగ్గురు వ్యోమగాములకు ప్రస్తుతం శిక్షణ కూడా పూర్తి కావొచ్చింది.. సాధారణంగా ఉపగ్రహాలను నింగిలోకి పంపే ప్రక్రియతో పోల్చితే వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే ప్రక్రియ అత్యంత క్లిష్టమైనది. వ్యోమనౌకను భూమిపై నుంచి కక్ష్యలోకి పంపడం కోసం భారీ బరువును మోసుకెళ్లే సామర్థ్యం కలిగి ఇస్రోకి నమ్మకమైన %జీఎస్ఎల్వీ%–3 వాహక నౌక ద్వారా ఈ ప్రయోగం జరగనుంది.. అయితే నిర్దేశిత సమయం.. అంటే మూడు రోజుల ప్రయోగం తర్వాత తిరిగి వ్యోమగాములు భూమికి తిరిగి తీసుకు రావడం అసలైన సవాల్.. ఇందుకోసం వాడే టెక్నాలజీ ఇస్రో సొంతంగా రూపొందిస్తోంది.. తిరిగి వచ్చే సమయంలో క్యాప్సూల్ మాడ్యూల్ ద్వారా భూమికి తిరిగి వస్తారు.. అంతరిక్షం నుంచి భూకక్ష్యలోకి వచ్చేప్పుడు దాని వేగం చాలా ఎక్కువగా ఉంటుంది.. అందుకే ఆ మాడ్యూల్ సముద్రంలో పడేలా చూస్తారు. అలా పడ్డాక దాన్ని రికవరీ చేసేందుకు ముందుగానే నావి, ఆర్మీ, ఇస్రో అధికారులు సిద్ధంగా ఉంటారు.. ఈ ప్రక్రియను గత నెలలోనే ముగించిన ఇస్రో తాజాగా మరో పరీక్షను కూడా చేపట్టింది.

# శరద్ పవార్, అజిత్ రహస్య భేటీ..



ముంబై: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ తిరుగుబాటు నేత అజిత్ పవార్, ఆ పార్టీ చీఫ్ శరద్ పవార్ శనివారం రహస్యంగా సమావేశమయ్యారు. పూణె కోరేగావ్ పార్క్ ప్రాంతంలో ఉన్న ఒక వ్యాపారవేత్త నివాసంలో వారిద్దరూ కలుసుకున్నారు. శనివారం మధ్యాహ్నం 1 గంటకు కారులో ఆ ఇంటికి వచ్చిన శరద్ పవార్ సాయంత్రం 5 గంటలకు అక్కడి నుంచి తిరిగి వెళ్లారు. అనంతరం సాయంత్రం 6.45 గంటలకు అజిత్ పవార్ మీడియా కంటపడకుండా అక్కడి నుంచి జారుకున్నారు. ఈ నేపథ్యంలో వ్యాపారవేత్త ఇంట్లో రహస్యంగా కలుసుకున్న శరద్ పవార్, అజిత్ పవార్ సుమారు ఐదు గంటలపాటు ఏం మాట్లాడుకున్నారు అన్నదానిపై సస్పెన్స్ నెలకొన్నది. మహారాష్ట్ర రాజకీయాలు మరో మలుపు తిరుగుతాయా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. కాగా, ఇదేమీ రహస్య మీటింగ్ కాదని ఎన్సీపీ మహారాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ మీడియాతో ఆదివారం అన్నారు. అజిత్ పవార్‌తో కలిసి తాను కూడా అక్కడికి వెళ్లినట్టు తెలిపారు. అయితే తాను త్వరగా అక్కడి నుంచి వెళ్లిపోయానని చెప్పారు. ఈ నేపథ్యంలో శరద్ పవార్, అజిత్ పవార్ మధ్య ఏం సంభాషణ జరిగిందో అన్నది తనకు తెలియదన్నారు. అలాగే ఎన్సీపీ చీలిపోలేదని, తమ అధినేత శరద్ పవార్ అని మరోసారి స్పష్టం చేశారు.



## దళితుల హక్కుల కోసం పోరాడుతున్న వ్యక్తి పొంగులేటి: పిన్నమనేని, వెనిగండ్ల



గుడివాడ : దళితుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న వ్యక్తి పొంగులేటి జయరాజ్ అని అర్బన్‌బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), వెనిగండ్ల రాములు అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షులు పొంగులేటి జయరాజ్ 58వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు రాజకీయ, దళిత, బిసి, మైనార్టీ సంఘాల నాయకులు హాజరై పొంగులేటిని పూలమాలలతో సత్కరించి జన్మదిన కేక్‌ను కట్‌చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి, వైసీపీ, బిజెపి, జనసేన, బిఎస్.పి పార్టీల నాయకులు అంగడాల సతీష్, వెంపటి సైమన్, కంచర్ల సుధాకర్, చోరగుడి ఇజ్రాయేల్, వీరిశెట్టి నరసింహరావు, సానా భోగేశ్వరరావు, నీలం ప్రభాకరరావులు మాట్లాడుతూ ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షునిగా పొంగులేటి దళితుల అభ్యున్నతికి కృషిచేసారన్నారు. ముఖ్యంగా గుడివాడ పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో దళితసంఘాల నాయకులు చంటి, గడ్డం ప్రకాష్‌దాసు, మెండు జోజిబాబు, తాళ్ళూరి నాగేశ్వరరావు(డాల్ఫిన్), కోటిబాబు, బెజం సువర్ణరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ కలయికలో ఎన్నో తీపి జ్ఞాపకాలు: ఏజికె మున్సిపల్ పాఠశాల పూర్వ విద్యార్థులు



గుడివాడ : ఏరా.. ఏం చేస్తున్నావ్.. ఎలా ఉన్నావ్...ఎక్కడ ఉంటున్నావ్... అని తోటి విద్యార్థులు, మాస్టారూ బాగున్నారా.. అని గురువుల్ని ఆప్యాయంగా శిష్యుల పలకరింపులతో అపూర్వ కలయిక ఆధ్యాంతం ఉత్సాహంగా కొనసాగింది. 45 క్రితం పదోతరగతిలో విద్యను అభ్యసించిన సహచరులు, విద్యా బోధన చేసిన గురువుల పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య(ఏజికె) మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 1977-78 పుర్వవిద్యార్థుల కలయిక ఆదివారం ఏజికె ఎంహెచ్ స్కూల్ వేదికగా నిలిచింది. విద్యార్థులు ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఆటపాటలతో అపూర్వ కలయికకు వన్నె తెచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యా బుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు అధిరోహించేందుకు దోహదపడిన గురువులకు పాదాభివందనాలు చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. విద్యార్థులు తమ తోటి సహచరుల మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. కొందరు తమ పిల్లలతో మరికొందరు తమ జీవిత సహచరులతో సమ్మేళనానికి విచ్చేయడంతో ఆవరణ కళాకాంతులతో నిండింది. 45 ఏళ్ళ తరువాత కలిసిన తాము తిరిగి విడిపోతున్నామనే బాధ పూర్వ విద్యార్థుల కళ్లల్లో స్పష్టంగా కనిపించింది. ప్రతి ఏడాది ఏదో ఒక సందర్భంలోనైనా అందరూ కలవాలి అనే ఆలోచన ప్రతి ఒక్కరి మనసుల్లోనూ మెదిల్లింది. దీనికి కార్యరూపణ దాల్చేందుకు సంసిద్ధులు అవుదామని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా గురువులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

## సమాజసేవ కై రోటరీలో చేరాలని అవగాహనా ర్యాలీ




చీరాల, ఆగష్టు 13, ప్రజాపాలన : సమాజసేవకై రోటరీలో చేరాలని, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, వాకింగ్, సభ్యులు, స్కూల్ విద్యార్థులతో అవగాహనా కార్యక్రమం చేపట్టారు. పట్టణ పురవీధులలో, జాతీయ జెండాలు చేత బూని, రోటరీ లో చేరండి, సమా జ సేవ చేయండి, అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. రోటరీ చేసే కార్యక్రమాలను ప్రధాన కూడళ్ళలో, ప్రజలకు వివరించారు. కార్యక్రమం లో రోటరీ అధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు, సెక్రటరీ చీరాల కృష్ణమూర్తి, కోశాధికారి పోలుదాసు రామకృష్ణ, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డి.వి.సురేష్, ప్రముఖ సీనియర్ న్యాయవాది బి.హేమంత్ కుమార్, రోటరీ మాజీ అధ్యక్షులు డా.బాబూరావు, ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డా.వరికూటి.అమృతపాణి, గుర్రం రాఘవరావు, శీరాం రమేష్, జి.వై.ప్రసాద్, యం.వి.రామారావు, రాజన్, ప్రతాప్, రోటరీ, వాకింగ్ సభ్యు లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏలూరి కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

పర్చూరు, ఆగష్టు 13, ప్రజాపాలన : ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ల సంయుక్త ఆధ్వర్యంలో, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో, పర్చూరు నియోజకవర్గ పరిధిలోని, యద్దనపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించిన ఉచిత కంటి మెగా వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. ఉదయం 7గంటలకే ప్రజలు పెద్ద ఎత్తున వైద్య శిబిరానికి క్యూ కట్టారు. పురుషులకు, మహిళలకు వేరువేరుగా, ప్రత్యేక కౌంటర్ల ద్వారా, ఓపీలు నిర్వ హించారు. ఈ వైద్య శిబిరానికి 1117 మంది హాజరు కాగా, 519 మందిని శస్త్ర చికిత్సకు వైద్యులు రిఫర్ చేశారు. తొలుత యద్దనపూడి మండల అధ్య క్షుడు నల్లపునేని రంగయ్య చౌదరి,



తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు తొండపు ఆదినారాయణ, నాయకులు రావిపాటి సీతయ్య, కామేపల్లి హరిబాబు, బోయపాటి సాంబయ్య, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు, కోయా సతీష్, సాధినేని రంగారావు, సుబ్బయ్య, సాంబశివరావు లు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి, నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, రక్త పరీక్షలను ఉచితంగా చేసి, కంటి పరీక్షలు నిర్వహించారు. ఉదయం 7గంటలకు ప్రారంభ మైన ఓపి మధ్యా హ్నం 2 గంటల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధియే లక్ష్యంగా, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి కృషి చేస్తు న్నారన్నారు. రాజకీయాలకు, కులమతాల కతీతంగా, ఏలూరి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ,సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా,ఎమ్మెల్యే ఏలూరి గత 15 ఏళ్లుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అంధత్వ నివార ణే లక్ష్యంగా, ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా, ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ, ప్రజలకు అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో, మో కాళ్ళ ఆపరేషన్లు, కంటి వైద్య శిబిరాలు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, సమాజ సేవలో అగ్రభాగాన్ని నిలుస్తున్నారని కొనియాడారు. క్యాంపులో పాల్గొన్న ప్రజలందరికీ ఇబ్బందులు లేకుండా, తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ధూళిపాళ్ల వెంకటస్వామి, కర్లపూడి నాగేశ్వరరావు, శంకర్, నాగబాబు, శేషురెడ్డి, అంకమ్మ, నారాయణస్వామి, సింగు చంద్రశేఖర్, ఈదల అనిల్, కొరిటాల వంశీ, కనక రాజు, రాము , తదిత రులు పాల్గొన్నారు.

## ఏపీ సి ఓ ఎస్ ఉద్యోగుల అభినందన సభ

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 13 (ప్రజాపాలన ప్రతినిధి.)మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ లో విలీనం కాబడిన ఉద్యోగుల అభినందన సభ ముఖ్యఅతిథిగా హాజరైన.. నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .అదివారం నరసరావుపేట లింగంగుంటలోనే స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు APCOS లోని విలీనం కాబడిన ఉద్యోగులచే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమానికి గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా MJPAPBCWREI సొసైటీ నందు పనిచేస్తున్న 1431 మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారు స్థాపించినటువంటి APCOS లో విలీనం చేయడంలో తమరు చేసిన మహోన్నతమైన కృషి మా 1431 మంది అవుట్ సోర్సింగ్ కుటుంబాలు తరుపున ఈ రోజు వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి గౌరవ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి మరియు apcos సిబ్బంది కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన APCOS సిబ్బంది గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది, వివిధ నియోజకవర్గ APCOS టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులు లింగంగుంట్ల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా చైతన్య కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శ్రీ మహాభారత మహోత్సవం



తిరుపతి జిల్లా, పాకాల ఆగస్టు 13 (ప్రజాపాలన న్యూస్) తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామలచెరువు పంచాయతి మబ్బునేనిపల్లి నందు మబ్బునేని చైతన్యకుమార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 13వ వార్షిక శ్రీ మహాభారత మహోత్సవం అత్యంత వైభవంగా తేది: 31.07.2023 నుండి 13.08. 2023 వరకు జరిగినది. ఈ మహాభారత మహోత్సవంలో పగలు హరికథ రాత్రి పూట నాటకములు జరిపించారు. మహాభారతానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహాభారతం మహోత్సవాలను మబ్బు నేను చైతన్యకుమార్ చారిటబుల్



ట్రస్టు ద్వారా గత 13 సంవత్సరాలు నుంచి బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మబ్బినేని రఘుపతి మరియు మబ్బినేని కుటుంబ సభ్యులు జరిపిస్తున్నారు. మహాభారత నాటకోత్సావాలలో పాల్గొన్న నాటక కళాకారులకు, హరికథ దాసులకి, అన్నదానం చేపించిన దాతలకు, సౌండ్ అండ్ లైటింగ్ వారికి అక్కడికి విచ్చేసిన భక్తులకి ప్రజలకి ప్రతి ఒక్కరికి బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మబ్బినేని రఘుపతి ధన్యవాదాలు తెలిపారు.

## జనప్రియ అరవింద్ అపార్ట్మెంట్స్ లో ఘనంగా రజతోత్సవ వేడుకలు




మేడిపల్లి, ఆగస్టు13 (ప్రజాపాలన ప్రతినిధి) రామంతాపూర్లోని జనప్రియ అరవింద్ అపార్ట్మెంట్స్ లో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మాట్లాడుతూ జనప్రియ అపార్ట్మెంట్స్ లో రజతోత్స వేడుకలను జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. జనప్రియలో కుటుంబ సభ్యులుగా వ్యవహరించడం తోపాటు కలిసి మెలిసి ఉండడం విశేషమని పేర్కొన్నారు. సొంత ఇళ్లల్లో కంటే అపార్ట్మెంట్లో ఉండడం శ్రేయస్కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. ఓటమితో కృంగిపోవద్దని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఓటమి విజయానికి నాంది అని పేర్కొన్నారు. వేడుకలలో ఉప్పల్ సిఐ గోవింద్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, రఘుపతి రెడ్డి, జనప్రియ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ అలీ, ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి ప్రమోద్ కుమార్, సుధాకర్ నాగరాజు ఎం నాగరాజు కైలాష్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా మేనిఫెస్టో మహిళలకు ఎంతగానో ఉపయోగం: కోగంటి బాబు



కంచికచర్ల ఆగస్టు 13 ప్రజాపాలన ప్రతినిధి జాతీయ టిడిపి నాయకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో మహి ళలకు ఎంతగానో దోహదపడుతుందని టిడిపి మం డల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు తెలిపారు. మం డల పరిధిలోని మొగులూరు గని ఆత్కూరు గ్రామాల నందు ఆదివారం మహాశక్తి కార్యక్రమం నిర్వహిం చా రు. ఈ కార్యక్రమంలో మహిళలకు చంద్రబాబు ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో వివరిస్తూ ఆయా కరపత్రాలను కో గంటి ప్రతిఇంటింటికి కలియతిరిగి ప్రజలకు అందజే యడం జరిగినది. ఈ సందర్భంగా కోగంటి మాట్లాడు తూ ఆనాడు వైసిపి రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అంటూ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరో హించి ప్రజలను పచ్చిగామోసం చేశారని ఆరోపిం చా రు. నేడు మహిళలకు చంద్రబాబు ప్రవేశపెట్టిన మే ని ఫెస్టో నారీమణులకు ఒక వరం లాంటిది అన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను గ్రామ గ్రామాలలోమహిళలుబ్రహ్మరథం పడుతూ ఎంతగానో ఆద రిస్తున్నారు అని కోగంటి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఇమాంస షేక్ సైదా ఎంపరాల ఆంజనేయులు ఉప్పెర్ల ఆంజనేయులు షేక్ మౌలా షేక్ రహిమాన్ తదితరదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## “మహా ధర్నాను” విజయవంతం చేయండి

టిడిపి చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు పిలుపు

తిరుపతి జిల్లా, పాకాల మండలం, (ప్రజాపాలన న్యూస్): 14.08.23 వ తేదీ, సోమ వారం 09.30 గంటలకు ఓటరు పరిశీలన సజావుగా జరగనందుకు నిరసనగా తిరుపతి ఆర్.డి.ఓ కార్యాలయం ఎదుట శ్రీమతి సుధా రెడ్డి గారి ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం జరుగుతుందని చిత్తూరు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ పులి వర్తి నాని గారు నిర్ణయించారు. కావున తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, క్లస్టర్, యూనిట్, బూత్ , సెక్షన్ ఇంఛార్జి లతో పాల్గొని కార్యక్రమంను దిగ్విజయం చెయ్యాలని తెలుగుదేశం పార్టీ పాకాల మండలం మాజీ జడ్పిటిసి కనుమూరి సురేష్ చౌదరి ప్రస్తుత చంద్రగిరి నియోజకవర్గ%శీ% తెలుగు యువత ప్రెసిడెంట్ పిలుపునిచ్చారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి రూ.లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చిన సినీ డైరెక్టర్ బోయపాటి



తిరుపతి జిల్లా, పాకాల ఆగస్టు 13 (ప్రజాపాలన న్యూస్): పాకాల మండలంలో ఊట్లవారిపల్లి ఆనందగిరి పై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహ నిర్మాణానికి సినీ దర్శకుడు బోయపాటి శ్రీనివాస్ లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. పాకాల మండలంలోని తెలుగు దేశం పార్టీ నేత మందలపు వెంకటాద్రి నాయుడు చేతుల మీదుగా ఈ మొత్తాన్ని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డికి అందజేశారు.

## పల్నాడు జిల్లాలో లోకేష్ పాదయాత్ర విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

**జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మేత్త కోటిరెడ్డి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 13 (ప్రజాపాలన ప్రతినిధి) పల్నాడు జిల్లాలో ఇటీవల జరిగిన లోకేష్ పాదయాత్ర జీవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కోటిరెడ్డి తెలిపారు. ఆదివారం నరసరావుపేట టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నేతల సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మేత్త కోటిరెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా ముగిసిందని ,కార్యక్రమం విజయవంతం అయ్యేలా సహకరించిన తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంగ నేతలు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలుతెలిపారు.ఈ నెల 16న మంగళగిరి డాన్ బాస్కో లో హలో లోకేష్ కార్యక్రమం జరుగుతుందని , కార్యక్రమంకి పల్నాడు జిల్లాలో ఉన్న తెలుగు యువత,%అంట%,విద్యార్థులు,నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నాం .తెలుగు యువత నేతలపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తేయాలని డిమాండ్ చేశారు.ఈ మీడియా సమావేశంలో కూరపాటి హనుమంతరావు, శ్రీనివాసరావు,గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రఫీ,శివ,కాజా,సాయి,రాఘవ తో పాటూ
పలువురు నేతలు పాల్గొన్నారు.

## దేశాన్ని కాపాడుకుందాం.... రాష్ట్రాన్ని రక్షించుకుందాం.



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 13 (ప్రజా పాలన ప్రతినిధి ): దేశాన్ని కాపాడుకుందాం రాష్ట్రాన్ని రక్షించుకుందాం , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండ కట్టండి. ఆగస్టు 17న నుండి సెప్టెంబర్ 8.. వరకు జరిగే సిపి ఐ ఆధ్వర్యంలో జరిగేబస్సు యాత్రను. జయప్రదం చేయండి అని కామ్రేడ్ ముప్పాళ్ళ పిలుపు ఇచ్చారు. ఆదివారం ఉదయం 10 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ పల్నాడు జిల్లా సమితి సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన సమస్యల పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు . సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి %ఋ% మారుతివరప్రసాద్ మాట్లాడుతూఈ నెల 17వ తేదీ నుండి సెప్టెంబర్ నెల 8వ తేదీ వరకు సిపిఐ ఆధ్వర్యంలో జరుగు బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆగస్టు 27వ తేదీన పల్నాడు జిల్లా సాతులూరు వద్ద ఘనంగా బస్సు యాత్ర కు ఘనంగాస్వాగతం పలకాలని ఏడు నియోజకవర్గాల నుండి పార్టీ క్యాడర్ ప్రజా సంఘ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు నరసరావుపేటలో రోడ్డు షోను వినకొండ లో జరుగును బహిరంగ సభజయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శ లు... ఎస్.కె హుస్సేన్ కాస రాంబాబు , సిపి ఐజిల్లా నాయకులు భూదాల శ్రీనివాసరావు , కే శరత్ భైరవపట్నం రామకృష్ణ , ఎం శ్రీనివాసరావు , సిహెచ్ సత్యనారాయణ రాజు.ఎన్ రామసుబ్బాయమ్మ , ఎస్కే సుభాని ,ఎం సుబ్బారావు, వైదన. వెంకట్ , ఎస్ కే చిన్న సైదా, ఎం బాబురావువాగ్యు నాయక్ పాల్గొన్నారు.

## సంటయ్యకు న్యాయం జరిగే వరకూ దీక్షలు కొనసాగిస్తాం

**దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం నారాయణ డిమాండ్.**

బద్వేలు,ప్రజా పాలన ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లి గ్రామం 1770 సర్వే నెంబర్లు ప్లాట్ నెంబరు 513 స్థలమును గంజికుంట సంటయ్యకు ఇవ్వడం జరిగింది. ఆ స్థలాన్ని ఇటీవల అగ్రకులస్తులు దౌర్జన్యంగా ఆక్రమించుకొని బేస్



మఠం కట్టుతూ, పిల్లర్స్ వేస్తున్నప్పటికీ ఇది మా స్థలమయ్యా అని అడిగితే దౌర్జన్యానికి దిగారని, ఈ విషయమై రెవిన్యూ డివిజనల్ అధికారి కి ఫిర్యాదు చేయడం జరిగిందని, ఆర్డీవో మీకు జెన్యూన్ ఉందని తాసిల్దార్ని సంప్రదించండి అని ఆయన చెప్పగా తాసిల్దారు నిమ్మకు నీరు ఎత్తినట్లు దళితుల పట్ల న్యాయం చేయకపోగా నీ ఇష్టం వచ్చింది చేసుకోండి అని దబాయించడం, ఈ విషయమై అధికారులు కూడా దళితుల పట్ల వివక్ష చూపడం మంచి పద్ధతి కాదని, గంజికుంట సంటయ్య కు న్యాయం జరగకపోతే పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రిలే నిరాహార దీక్షలు 13వ రోజుకు చేరుకున్నప్పటికీ, అధికారులు స్పందించకపోవడం దళితులు పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి గంజికుంట సంటయ్య కు న్యాయం చేసి, ఆయన ప్లాట్ ను ఆయనకే చేరే విధంగా కృషి చేయాలని, ఆ విధంగా చేయకపోతే దశలవారీగా పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్ చిన్నయ్య, గంజికుంట చిన్నక్క, ఏసురత్నం డి హెచ్ పి ఎస్ ఏరియా కార్యదర్శి కే బాబు, పి చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర దినోత్సవ పరేడ్ కు సర్వం సిద్ధం

### పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఆగస్టు 13 (ప్రజాపాలన ప్రతినిధి.): స్వాతంత్ర దినోత్సవ పెరేడ్ కు సర్వం సిద్ధం చేసినట్లు పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి తెలిపారు . ఈనెల 15న నరసరావుపేట మునిసిపల్ క్రీడా ప్రాంగణంలో జరగనున్న లి77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పల్నాడు జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే పోలీస్ పరేడ్ రిహార్సల్స్ ను పరిశీలించి,లి మెరుగైన ప్రదర్శన కొరకు పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చిన ఎస్పీ రవిశంకర్ రెడ్డి. జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి జాతీయ



పతాకాన్ని ఆవిష్కరించి,గౌరవ వందనం చేసిన తరువాత అదనపు ఎస్పీ(ఏఆర్) రామచంద్ర రాజు పర్యవేక్షణలో ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ సూచనల మేరకు నరసరవుపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మహేష్ పరేడ్ కమాండర్ గా ఎస్పీ కి గౌరవ వందనం సమర్పించడం జరిగినది. అనంతరం పోలీస్ కవాతు రిహార్సల్స్ ను పోలీస్ పరేడ్ కవాతు వాహనంపై ఎస్పీ రవిశంకర్ రెడ్డి పరిశీలించారు. పోలీస్ బ్యాండ్ వారి శృంగధ్వనులతో కనుల పండుగగా సాగిన ఈ కవాతు రిహార్సల్స్ చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ ప్రదర్శన చాలా బాగుందని,ఇంకా ఏవైనా లోటుపాట్లు వుంటే సరిదిద్దకుని అందరూ సమన్వయంతో ఆగస్టు 15వ తేదీన కూడా ఇదే విధంగా అత్యుత్తమ



ప్రదర్శన కనపరచాలని పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి( అడ్మిన్) ఆర్. రాఘవేంద్ర , ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్ర రాజు , డీఎస్పీ కె.వి మహేష్ , ఏ ఆర్ డిఎస్పి చిన్ని కృష్ణ , %=అ%లు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గోల్డెన్ అవర్ విశ్వవ్యాపితం కావాలి

**శ్రీలంక ఆహార భద్రత, వాణిజ్య వ్యవహారాల శాఖ మంత్రి సతాశివమ్ వియలందేరన్ వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ 'గోల్డెన్ అవర్' ప్రాజెక్ట్ ఆవిష్కరణ**



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి : ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్ పువ్వాడ రామకృష్ణ సారథ్యంలో వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ చేపట్టిన 'గోల్డెన్ అవర్' ప్రాజెక్టు విశ్వవ్యాపితం కావాలని శ్రీలంక ఆహార భద్రత, వాణిజ్య వ్యవహారాల శాఖ మంత్రి సతాశివమ్ వియలందేరన్ ఆకాంక్షించారు. ఎంజీరోడ్డులోని ఫార్చ్యూన్ మురళీ పార్క్ హెూటల్ నందు ఆదివారం జరిగిన గోల్డెన్ అవర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రమాదాల్లో గాయపడిన వారికి, పక్షవాతానికి గురైన వారికి, తల, మెదడు భాగాల్లో తీవ్రమైన గాయాలైన వారికి తొలి గంట వ్యవధిలో చికిత్సనందిస్తే మెరుగైన ఫలితాలను సాధించొచ్చని తెలిపారు. గోల్డెన్ అవర్ గా పేర్కొనబడే మొదటి గంట వ్యవధిలో సంపూర్ణ చికిత్సనందించేలా అత్యాధునిక సదుపాయాలు, అగ్రశ్రేణి వైద్య నిపుణులతో ప్రత్యేక న్యూరో విభాగాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడే సంజీవని లాంటి గోల్డెన్ అవర్ ప్రాజెక్టును విస్తృతం చేసేందుకు తమవంతు సహకారం అందిస్తామని సతాశివమ్ వియలందేరన్ హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ, బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ స్ట్రోక్ సంభవించిన వెంటనే సరైన చికిత్సను అందించడం ద్వారా మంచి ఫలితాలు లభిస్తాయని, చికిత్స ఆలస్యమైతే ప్రాణాపాయానికి గానీ, జీవితకాల వైకల్యానికి గానీ దారి తీయవచ్చని అన్నారు. త్వరితగతిన చికిత్స తీసుకోవడం గురించి గోల్డెన్ అవర్ ద్వారా అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు.అనంతరం, టెమా-సీఎంఎఐ చైర్మన్ ప్రొఫెసర్ ఎన్.కె. గోయల్ మాట్లాడుతూ, న్యూరో క్రిటికల్ కేర్ కు సంబంధించిన అంతర్జాతీయ స్థాయి వైద్య విభాగాన్ని విజయవాడలో నెలకొల్పడం అభినందనీయమని అన్నారు.గోల్డెన్ అవర్ రూపకర్త, వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ న్యూరో విభాగం డైరెక్టర్ డాక్టర్ పువ్వాడ రామకృష్ణ మాట్లాడుతూ, గోల్డెన్ అవర్ ప్రాజెక్టుకు లభిస్తోన్న స్పందన అద్భుతమని అన్నారు. ప్రాజెక్టును ప్రజలకు చేరువ చేసేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ చైర్మన్, ప్రఖ్యాత కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ గుంటూరు వరుణ్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి. సుబ్రహ్మణ్యేశ్వర్ రావు, ప్రముఖ యూరాలజిస్టు డాక్టర్ కె. లలిత, ఇంటర్వెన్షనల్ న్యూరో సర్జన్ డాక్టర్ సుధీర్ సుగ్గల, ప్రముఖ బేరియాట్రిక్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ గొర్తి గణేష్, ఫార్చ్యూన్ మురళీ పార్క్ సీఎండీ ముత్తవరపు మురళీకృష్ణ, జీన్ పవర్ఎక్స్ ఎండీ డాక్టర్ కళ్యాణ్ రామ్ ఉప్పలపాటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ పలు సేవా కార్యక్రమాలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: లయన్స్ క్లబ్ 316A జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ ఎ. గోపాలరావు డాన్ టు డస్క్(సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు) పర్యటనలో భాగంగా ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ ను సందర్శించి, క్లబ్ సభ్యులందరినీ పరిచయం చేసుకుని, స్థానిక ఆలంబన బాలికల వసతి గృహం (సెయింట్ జోసెఫ్ హాస్పిటల్ ప్రాంగణం) లోగల బాలికలకు 4000/- విలువచేసే నిత్యావసర వస్తువులు మరియు 5000/- నగదు అందజేశారు. నిరాదరణకు గురైన బాలికలను చేరదీసి, విద్య నేర్పిస్తూ, వారికి సేవ చేస్తున్న సిబ్బందికి, నన్స్ కి, మదర్ సుపిరియర్ కి ధన్యవాదాలు తెలుపుతూ ప్రతిపాడు లయన్స్ క్లబ్ వారు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని, మంచి వ్యక్తిత్వం సేవా భావం గల వ్యక్తులను క్లబ్లో చేర్చుకోవాలని సూచించారు. తర్వాత మినర్వా విద్యా ప్రాంగణంలో ట్రీ ప్లాంటేషన్ ప్రాజెక్టులో భాగంగా డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు డిస్ట్రిక్ట్ గవర్నర్ తో పాటు ఫస్టు డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ లయన్ ఎన్విబిఎస్ ప్రసాద్ ,సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సూర్య ప్రకాష్ ,రీజనల్ చైర్మన్ పి. సుధీర్, జోనల్ చైర్మెన్ సత్యనారాయణ ,కేబినెట్ ట్రెజరర్ పి. కాళిదాస్ ,పాస్ట్ రీజనల్ చైర్మన్ సత్యనారాయణ రాజు, స్థానిక లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఇంజనీర్ మోహన్ ,సెక్రటరీ రెడ్డి నాయుడు, లయన్ రమేష్ రాజు, లయన్ పంతం కృష్ణ, లయన్ రాజు (గోపి), లయన్ వెంకట రత్నం,లయన్ ఇంధన యేసు బాబు, లయన్ జి నాగేశ్వరరావు,లయన్ సాంబశివరావు,లయన్ సంజీవరావు, లయన్ డేవిడ్ రాజు,లయన్ సాకేత్ వర్మ ,లయన్ డాక్టర్ కిరణ్, పాల్గొన్నారు.

## త్రాగునీటి సరఫరా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి: ఆర్ డబ్ల్యు ఎస్ సూపర్నెంట్ వెంకటరమణ




పెనుగంచిప్రోలు ఆగష్టు13 ప్రజా పాలనప్రతి నిధిఇ టీవల కురిసిన భారీ వర్షాలకు, ఉధృతంగా పొంగి పొ రలిన వరదలకు, గ్రామపంచాయతీ పైపులైన్ల పరిస్థితి ని చూసేందుకు ఉమ్మడి కృష్ణాజిల్లా ఆర్ డబ్ల్యూ ఎస్ సూపరిండెంట్ డి వెంకటరమణ ఆదివారం పెనుగం చిప్రోలు వచ్చారు శనివారం నాడు ఎన్టీఆర్ జిల్లా క లెక్టర్ వారి కార్యాలయంలో రాష్ట్ర హెూంశాఖ మాత్యు లు ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు తానేటి వనిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉ దయభాను, జిల్లా కలెక్టర్ శ్రీ ఢిల్లీ రావు నేతృత్వంలో జరిగిన జగ్గయ్యపేట నియోజకవర్గం అభివృద్ధి సమీక్ష సమావేశం లో పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచా యతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, అభివృద్ధి కమి టీ చైర్ పర్సన్ వేల్పుల రవికుమార్ పెనుగంచిప్రోలు గ్రామాల్లో మంచినీటి అద్దటి విషయం, ప్రజల పడుతు న్న ఇబ్బందులు, అధికారులు సిబ్బంది పడుతున్న క ష్టాన్ని, అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ స మస్యను అత్యంత ముఖ్యమైన సమస్యగా గుర్తించా లని ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ప్రభుత్వాన్ని కోరారు. అందరు స్పందించిన జిల్లా ఇన్చార్జి మినిస్టర్ శ్రీమతి తానేటి వనిత మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదిక మీద చేయాలని కలెక్టర్ ఎస్ ఇ ని ఆదేశిం చారు.దీనితో జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ వెంకటరమణ పెనుగంచిప్రోలు కు వచ్చి సర్పంచ్ తో కలిసి విషయ మై సమీక్షించారు దాదాపు మూడు చోట్ల పైపులు ధ్వంసం అయినట్లు గుర్తించారు. ఇప్పటికే సర్పంచ్ పద్మ కుమారి ఆధ్వర్యంలో రెండు చోట్ల గత పది రో జులు కష్టపడి వాటిని పునరుద్ధరించారు. ఉధృతంగా నీరు ప్రవహించే మున్నేటి పాయలు వద్ద సుమారు 200 మీటర్లు పైపులైను కొట్టుకొని పోయినట్లు గుర్తిం చారు.. వారం పది రోజుల్లో ఈ పైపులను పునరుద్ధ రించి మంచినీటి సరఫరా పథకాన్ని యధావిధిగా కొ నసాగిస్తామని ఎస్ ఇ వెంకటరమణ తెలిపారు ఇతర గ్రామాలతో పోలిస్తే పెనుగంచిప్రో గ్రామ ప్రజలకు మం చినీటిని సర్పంచ్ ప ద్మ కుమారి తనవంతు అందిస్తు న్నారని ఆయన అభి నందించారు..

## స్మశానవాటికకు దారేది..?



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. మనిషి చనిపోయిన తరువాత.. స్వర్గానికి.. వెళతారో... నరకానికి. వెళతారో.. తెలియదు కానీ.. ఆ చనిపోయిన. శవాన్ని. తీసుకెళ్లే వాళ్ళు మాత్రం నరకం చూస్తున్నారు.ఇక వివరాల్లోకి వెళితే....కాకినాడ జిల్లా జగ్గంపేట.మండలం రామవరంలి..గ్రామానికి చెందిన చెందిన కొత్త ఎస్సీ కాలనీ.లో చింతపల్లి వెంకటలక్ష్మి అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఆ శవాన్ని స్మశాన వాటికకు తీసుకు వెళ్ళడానికి. నానా ఇబ్బందులు పడుతున్న రామవరం కొత్త ఎస్సీ కాలనీ వాసులు.. ఈ రామవరం గ్రామం ఎక్కడో మారుమూల ప్రాంతం కాదు కొండ ప్రాంతం అంతకన్నా కాదు నేషనల్ హైవే పక్కన ఉన్న ఊరు.. రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా.ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు..జుత్తుక నాగేశ్వరరావు.. మాట్లాడుతూ.. 70 సంవత్సరాల నుండి ఇదే మా పరిస్థితి ప్రభుత్వాలు మారుతున్నాయి నాయకులు మారుతున్నారు కానీ మా బతుకులు మాత్రం మారటం లేదని జుత్తుక నాగేశ్వరరావు అన్నారు ఎప్పటికైనా నాయకులు నిద్ర మేల్కొని మాకు స్మశాన వాటికకు దారి చూపించాలని కోరుకుంటున్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**సోమవారం 14, ఆగష్టు 2023**

## ప్రమాదకర బిల్లులకు పార్లమెంట్ ఆమోదం !

ప్రజలతో, పర్యావరణంతో ఎలాంటి సంబంధం లేకుండా ప్రైవేటు పెట్టుబడిదారులు జాతీయ వనరులను యథేచ్ఛగా దోపిడీ చేసుకోవడానికి అనుమతించిన విధానాన్నే కొనసాగిస్తూ, మోడీ ప్రభుత్వం రెండు బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, ఆమోదించింది. వీటివల్ల భవిష్యత్తులో తీవ్ర పర్యవసానాలు ఏర్పడే ప్రమాదముంది. అందులో ఒకటి అటవీ (సంరక్షణ) చట్టాన్ని (ఎఫ్‌సిఎ) సవరించడం కాగా, రెండవది గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) (ఎంఎండిఆర్) చట్టం. అడవులుగా పేర్కొనబడిన భూముల రిజర్వేషన్‌ను ఏకపక్షంగా తొలగించడాన్ని నివారించేందుకు 1980లో ఆమోదించబడిన అటవీ సంరక్షణ చట్టంలో కఠినమైన నిబంధనలు వున్నాయి. నిర్లక్ష్యపూరిత దోపిడీ నుండి అడవులను సంరక్షించుకోవాలన్నది దీని ఉద్దేశ్యం. అయితే ఆ తర్వాత 2006లో గిరిజన తెగలకు భూమి హక్కులు ఇవ్వడానికి, వారికి మౌలిక సౌకర్యాలు కల్పించడానికి గాను ఎఫ్‌ఆర్‌ఎగా తెలిసిన షెడ్యూల్డ్ తెగలు, ఇతర సాంప్రదాయ అటవీవాసుల (అటవీ హక్కుల చట్టం గుర్తింపు) చట్టం ద్వారా కొన్ని మినహాయింపులను చేర్చారు.రోడ్లు, రైల్వే లైన్లు, భద్రతాపరమైన సదుపాయాలు, రక్షణ శిబిరాలు, వైర్‌లెస్ స్టేషన్లు, వంతెనలు, కందకాలు, పైప్‌లైన్లు, జంతు ప్రదర్శన శాలలు, సఫారీలు, పర్యావరణ హితమైన పర్యాటక సదుపాయాల నిర్మాణం కోసం కొన్ని మినహాయింపులను ఇవ్వడం ద్వారా... ప్రస్తుతమున్న చట్టం యావత్ నియంత్రణా నిర్మాణాన్ని నిర్వీర్యం చేయడానికి, అడవుల నిర్వచనాన్ని నీరుగార్చడానికి ...మోడీ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. అడవిగా నిర్వచించని ప్రాంతాలను 'డీమ్డ్ ఫారెస్ట్'గా పరిగణించాలని పేర్కొంటూ 1996లో సుప్రీంకోర్టు నిర్దేశించినట్లుగా అడవుల భావనను తిరిగి నిర్వచించింది. గ్రామసభలు, ఇతర పర్యవేక్షక కమిటీల సమ్మతిని, అంగీకారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొంటున్న ఎఫ్‌ఆర్‌ఎ నిబంధనలను ఈ బిల్లు పక్కనబెట్టింది. సమ్మతి తెలియచేయాల్సిన అంశాన్ని గిరిజన కమ్యూనిటీలకే వదిలిపెట్టడంతో తమ భూములను లాక్కోవడానికి వ్యతిరేకంగా వారు ఏమీ చేయలేని నిస్సహాయులవుతున్నారు. ఒక్క దెబ్బతో, అడవుల విధ్వంసానికి సిద్ధమవుతోంది. అంతేకాదు! అడవుల్లో నివాసమేర్పరచుకున్న వారు నిర్వాసితులు కానున్నారు. అటవీ భూములను స్వాధీనం చేసుకోవడానికి చట్టాల ద్వారా, సుప్రీం కోర్టు ఉత్తర్వుల ద్వారా విధించిన క్రమబద్ధీకరణ పరిమితులను వదిలించుకోవడానికి ఇదంతా జరిగిందన్నది సుస్పష్టం. మోడీ ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో పర్యావరణ క్రమబద్ధీకరణ యంత్రాంగాన్ని అదేపనిగా ధ్వంసం చేస్తూ వచ్చింది. భవిష్యత్తులో జరిగే మార్పులు, ఏర్పడే పర్యవసానాలను దాని కొనసాగింపుగానే చూడాలి. గతంలో తీసుకున్న (గతంలో సవరణలుగా లేదా ఆఫీసు ఉత్తర్వులుగా ప్రవేశపెట్టిన) చర్యల్లో పర్యావరణ ప్రభావం అంచనా నిబంధనలు, కోస్తా ప్రాంత నియంత్రణలు తదితరాలు వున్నాయి. అటవీ సంరక్షణ చట్ట సవరణతో పాటుగా, ప్రభుత్వం జీవ వైవిధ్య చట్ట సవరణను కూడా ఇదే తరహాలో తీసుకువచ్చింది. ఈ చట్టం కింద జరిగే నేరాలను ఈ మార్పు నేరరహితం చేస్తుంది. 'క్రోడీకరించబడిన సాంప్రదాయ విజ్ఞానం' నిర్వచనాన్ని మసకబారుస్తుంది. ఆయుష్ ప్రాక్టీషనర్లను చట్ట పరిధి నుండి మినహాయిస్తుంది. ఇదంతా కలిసి కార్పొరేట్ ప్రయోజనాలకు ముఖ్యంగా కార్పొరేట్ ఔషధ సంస్థల ప్రయోజనాలకు అవసరమయ్యే రీతిలో అడవుల్లోని వృక్ష, జంతుజాలాన్ని అడ్డూ అదుపు లేకుండా దోచుకోవడానికి మార్గాన్ని సుగమం చేస్తుంది. ఇక ఈ వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్ ఆమోదించిన రెండవ సవరణ చట్టం గనులు, ఖనిజాల క్రమబద్ధీకరణను నీరుగారుస్తుంది, మార్చేస్తుంది. వాస్తవానికి ఈ చట్టం పరిధిలో... ఖనిజాల అన్వేషణ క్రమం కొన్ని కఠినమైన పరిస్థితుల్లో మినహా తవ్వడం, డ్రిల్లింగ్ చేయడం వంటి విధ్వంసకర చర్యలను నిషేధిస్తుంది. అయితే, సవరణ తీసుకువచ్చిన తర్వాత, ప్రాథమిక సర్వే క్రమంలో గుంటలు, కందకాలు తవ్వడం, డ్రిల్లింగ్ చేయడం, ఉపరితలంపైన తవ్వకాలు వంటివి అనుమతించబడ్డాయి. అటవీ ప్రాంతాల్లో ఈ తరహా అన్వేషణ ప్రాజెక్టులను ప్రారంభించేందుకు ఇకపై అటవీ అనుమతులు తప్పనిసరి కాదు. మన దేశంలో ఖనిజ సంపద పెద్ద మొత్తంలో అటవీ ప్రాంతాల్లో వుందన్నది అందరికీ తెలిసిన విషయమే. ఇలా చట్టాల్లో మార్పులు తీసుకురావడంతో, ఏ కార్పొరేట్ సంస్థ అయినా అటవీ ప్రాంతం లేదా ఆ ప్రాంతంలో నివసించే ప్రజలతో సంబంధం లేకుండా పూర్తి స్థాయి విధ్వంసక అన్వేషణను ప్రారంభించవచ్చు. ఇందుకు సంబంధించి, ఎఫ్‌సిఎ, ఎంఎండిఆర్ ఈ రెండు సవరణ చట్టాల విలీనం స్పష్టమైంది. పైగా, ఏవో కొన్ని నిర్దిష్ట కేసుల్లో కేంద్ర ప్రభుత్వ ప్రమేయం వుంటుంది మినహా సాధారణంగా గనుల హక్కుల వేలం అనేది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో వుంటుంది. కానీ ఈ సవరించిన చట్టం లిథియం, కోబాల్ట్, నికెల్, పొటాష్, తగరం, ఫాస్ఫేట్ వంటి వ్యూహాత్మక ఖనిజాలకు సంబంధించి హక్కులను కేంద్రీకృతం చేసింది. అదనంగా బంగారం, వెండి, రాగి, తదితరాలతో సహా 29 ఖనిజాలకు ప్రత్యేక తవ్వకాల లైసెన్సులను జారీ చేసే అధికారాన్ని కొత్త చట్టం కేంద్ర ప్రభుత్వానికే కట్టబెట్టింది. ఆరు లోహాలు–లిథియం, బెరీలియం, నియోబియం, టైటానియం, టాంటాలమ్, జిర్కోనియమ్‌లను 'ఆటోమేటిక్ మినరల్స్' జాబితా నుండి తొలగించారు. వాటి కోసం గనుల తవ్వకాలు, అన్వేషణ చేపట్టేందుకు ప్రైవేటు సంస్థలను అనుమతించారు. ఖనిజాల సగటు అమ్మకం ధర (ఎఎస్‌పి) లెక్కింపు నుండి వివిధ సుంకాలు, లెవీలను (గనుల వెలుపల ధర) కొత్త ఎంఎండిఆర్ నిబంధనలు మినహాయిస్తున్నాయి. ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించేందుకు, అలాగే ఈ రోజుల్లో బాగా డిమాండ్ వున్న లిథియం వంటి లోహాలతో పాటూ సహజ వనరులను లాభదాయకమైన రీతిలో దోపిడీ చేసేందుకు వీలు కల్పించడమే ఈ కొత్త నిబంధనల ఉద్దేశ్యంగా వుంది. మోడీ ప్రభుత్వం నిస్సిగ్గుగా అనుసరించే ఈ కార్పొరేట్ అనుకూల వైఖరి, అన్ని విధానాల్లోనూ (పన్నుల్లో కోతలు, రాయితీలు ఇవ్వడం నుండి లాభాలు ఇబ్బడిముబ్బడిగా పెంచుకునేందుకు దోహదపడేలా...రక్షణాత్మక కార్మిక చట్టాలను నీరు గార్చడం వరకు) విస్తరిస్తోంది. అలాగే ప్రభుత్వ రంగ ఆస్తులు, మౌలిక సదుపాయాలను అప్పగించడం నుండి బొగ్గు తవ్వకాలు, అణు ఇంధనం వంటి వ్యూహాత్మక రంగాలకు ప్రైవేటు సంస్థలకు ద్వారాలు తెరవడం వరకు చివరకు రక్షణ రంగంలో కూడా దేశ విదేశాల నుండి ప్రైవేటు పెట్టుబడులను అనుమతించడం వరకు వ్యాప్తి చెందుతోంది. పర్యావరణ చట్టాలకు, నిబంధనలకు నిర్లక్ష్యంగా చేసిన మార్పులను ఇంత విస్తృతమైన చట్ర పరిధిలో చూడాల్సి వుంది. పర్యావరణ పరిరక్షణ గురించి పైకి విపరీతమైన ఆందోళనను కనబరుస్తూ, వాతావరణ మార్పులపై పోరాడుతున్నామని చెప్పుకునే ఈ ప్రభుత్వం... వాస్తవానికి, ప్రజలను పణంగా పెట్టి మరింత పర్యావరణ విధ్వంసానికి దారితీసేలా దేశాన్ని నడిపిస్తోంది.

# పట్టణ జాతీయ ఉపాధి హామీ పథకం కావాలి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లాగే కేరళ రాష్ట్రంలో వామపక్ష ప్రభుత్వం 'అయ్యంకాళి పట్టణ ఉపాధి హామీ పథకం' అమలు చేస్తున్నది. డైరెక్టరేట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ కేరళ విభాగం ద్వారా ఈ పథకం అమలవుతుంది. సంవత్సరంలో సరిపడ పనులు లేనప్పుడు ఈ పథకం ద్వారా కుటుంబానికి వంద రోజులు పని కల్పించి పేదలను ఆదుకోవడం లక్ష్యం. నివాసం వున్న కార్పొరేషన్, మున్సిపాలిటీలలో పేర్లు నమోదు చేసుకున్న 15 రోజులకు జాబ్ కార్డులు ఇవ్వడం, పని కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో పని కల్పించడం జరుగుతుంది. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు రాకపోవడంతో అనేక జిల్లాల్లో పంట సాగు బాగా తగ్గింది. దీనివల్ల పట్టణాలకు వలసలు పెరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పట్టణ పేదలకు పనులు కల్పించడాన్ని అత్యంత ప్రాధాన్యతాంశంగా ప్రభుత్వం గుర్తించాలి. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్రంతో పోరాడాలి. వైసిపి తన ఎం.పి ద్వారా పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పట్టణ ఉపాధి హామీ పథకం బిల్లు చట్టంగా రావడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి. ఇతర రాష్ట్రాల లాగా మన రాష్ట్రంలో పట్టణ ఉపాధి పథకాన్ని ప్రవేశ పెట్టాలి. దేశంలో పట్టణ జనాభా పెరుగుతున్నది. ఈ జనాభా పెరుగుదలకు అనుగుణంగా పట్టణాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంలేదు. మరోవైపు వ్యవసాయంలో వస్తున్న మార్పులు పేదలను గ్రామాల నుండి పట్టణాలకు తరిమేస్తున్నాయి. ప్రతి పట్టణంలో మురికివాడల సంఖ్య పెరిగిపోతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న పట్టణ సంస్కరణలు పేద, దిగువ మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారాలు మోపుతున్నాయి. పట్టణాల్లోకి పెద్దఎత్తున చొరబడుతున్న కార్పొరేట్ సంస్థలు చిన్నచిన్న వ్యాపారాలను, స్వయం ఉపాధిని, చేతివృత్తులను చావుదెబ్బ తీస్తున్నాయి. ఇల్లు, తిండి, విద్య, వైద్యం లాంటి ఖర్చులు తలకు మించిన భారంగా మారాయి. వీటి వల్ల పట్టణాల్లో పేదరికం తీవ్రంగా పెరిగిపోతున్నది. సరైన తిండి కొరత, అప్పుల భారాలు, మానసిక ఒత్తిళ్ళు తీవ్రమవుతున్నాయి. దేశ జనాభాలో పట్టణ జనాభా సుమారు 38 శాతం వుంటుంది. పట్టణాల అభివృద్ధిలో కూలీల పాత్ర ప్రధానమైనది. కరోనా సమయంలో పట్టణ పేదలు తమ స్వగ్రామాలకు వెళ్ళడంతో పట్టణాలు ఎంతగా అల్లాడిపోయాయో చూశాము. దేశ స్థూల జాతీయ ఆదాయంలో పట్టణాల వాటా 62 శాతంగా వుందంటే అందులో ఈ శ్రామికుల కష్టం ముఖ్యమైనది. అలాంటి శ్రామికులకు పనులు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. యుపిఎ పాలనాకాలంలో వామపక్షాల ఒత్తిడితో తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల్లో అమలు చేయాలి. జాతీయ పట్టణ ఉపాధి హామీ పథకం కావాలి. పట్టణాల్లో పని చేయగలిగిన శ్రామికులకు సంవత్సరంలో వంద రోజుల పనిని చట్టబద్ధంగా కల్పించాలని సిపిఎం, వామపక్ష పార్టీలు అనేక సంవత్సరాలుగా కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కేరళలో సిపిఎం నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వం పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచింది. ఇటీవలే ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లో అనంతపురం పార్లమెంట్ సభ్యుడు తలారి రంగయ్య ఆగస్టు 5న ...జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య పేరు మీద ...'జాతీయ పట్టణ ఉపాధి హామీ పథకం' కోసం ప్రైవేటు మెంబర్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టారు.

**పట్టణీకరణ–పేదరికం**

బ్రిటీష్ పాలనా కాలంలో వారు అనుసరించిన విధానాల వల్ల దేశంలో పారిశ్రామికాభివృద్ధి జరగలేదు. తద్వారా పట్టణీకరణ చాలా అలస్యంగా ప్రారంభమై, నెమ్మదిగా అభివృద్ధి అయ్యింది. 1951 నుండి 2001 వరకు దేశంలో పట్టణాలు, నగరాల సంఖ్య 2125 మాత్రమే వున్నాయి. 2001 నుండి



2011 నాటికి 2771, ప్రస్తుతం సుమారు మూడు వేలకు పైగా నగరాలు వున్నాయి. 1971–81 మధ్య కాలంలో ప్రభుత్వ రంగం పెరగడం వల్ల 2001 వరకు పట్టణ జనాభా పెరుగుతూ వచ్చింది. ఆ తర్వాతి కాలంలో ప్రభుత్వ పారిశ్రామికాభివృద్ధి మందగించినప్పటికీ వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో యువత పట్టణాలకు రావడం పెరిగింది. ధనిక రైతుల్లో కొందరు పట్టణాల్లో స్థిరపడడం, వారి పిల్లలు చదువుల కోసం పట్టణాలకు రావడం ఆ తర్వాత అక్కడే స్థిరపడడం పెరిగింది. దళితులు తమపై కొనసాగుతున్న అణచివేత, కుల వివక్ష నుండి తప్పుకోవడానికి పట్టణ ప్రాంతాలకు వచ్చి స్థిరపడుతున్నారు. వీటితోపాటు పట్టణాల్లోకి పరిసర గ్రామాలను కలపడం వల్ల కూడా పట్టణ జనాభా పెరిగింది. పెరుగుతున్న జనాభాకు పని కల్పించడం, నివాసాలు ఏర్పాటు చేయడం ప్రభుత్వాల బాధ్యత. దేశవ్యాప్తంగా పట్టణాల్లో 2 కోట్ల ఇళ్ల కొరత వున్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. వీరికి నివాసాలు ఏర్పాటు చేసి, పనులు కల్పించకుండానే 100 స్మార్ట్‌సిటీలు నిర్మించేందుకు రూ.7,000 కోట్లు ఖర్చు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్ణయించింది. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే బాటలో రూ.1,000 కోట్లను స్మార్ట్‌సిటీస్ మిషన్‌కు కేటాయించింది. పాలకుల దృష్టిలో అభివృద్ధి అంటే స్మార్ట్‌సిటీల నిర్మాణం మాత్రమే. దేశంలో నిరుద్యోగం గత 40 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంతగా ఈ కాలంలో పెరిగిపోయి చదువుకున్న నిరుద్యోగులకు తోడు పనులు కోల్పోయిన వారు పెరిగిపోతున్నారు. 2022 మార్చి 14న జాతీయ గణాంకాల బ్యూరో విడుదల చేసిన లెక్కల ప్రకారం పట్టణ నిరుద్యోగం 12.6 శాతం, మహిళల నిరుద్యోగం 14.3 శాతంగా వుంది. వాస్తవంగా ఈ సంఖ్య 20.8 శాతం పైగా వుంటుందని నిపుణుల అంచనా. దీనికి తోడు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, అతి తక్కువ వేతనాలు, భద్రత లేని ఉపాధి... పట్టణ పేదలను పీడిస్తున్న అతి పెద్ద సమస్యలు. మన రాష్ట్రంలో పట్టణ జనాభా 2011 లెక్కల ప్రకారం 33.36 శాతం. 2000– 2011 మధ్యలో పట్టణ జనాభా 7 శాతం పెరిగింది. 2029 నాటికి 43 శాతానికి చేరుకుంటుందని అంచనా వేశారు. ప్రస్తుతం 17 కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 31 నగర పంచాయితీలు మొత్తం 125 పట్టణాలు వున్నాయి. ఇందులో 1,46,10,410 మంది నివసిస్తున్నారు. ప్రభుత్వం గుర్తించిన 5,409 మురికివాడల్లో మొత్తం పట్టణ జనాభాల్లో 18 శాతం మంది ఇక్కడ నివసిస్తున్నారు.

**పట్టణ పేదల పరిస్థితులు**

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క కొత్త పరిశ్రమ రాలేదు. గతంలో వున్న రైస్ మిల్లులు, ఆయిల్ మిల్లులు, చేనేత మగ్గాలు, ఆక్వా, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు వేల సంఖ్యలో మూతబడి లక్షల మంది ఉపాధి కోల్పోయారు. వున్న కొద్దిపాటి పనులకు తీవ్రమైన పోటీ పెరిగి కూలీ రేట్లు తగ్గడం, పనిదినాలు తగ్గడం జరుగుతుంది. పట్టణ పేదల్లో అత్యధికమంది ఆధారపడిన రంగం భవన నిర్మాణం. మాల్స్, ఇవెంట్ మేనేజ్‌మెంట్, విద్య, వైద్య సర్వీసులు, రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ ఏజంట్లుగా, గిగ్ కార్మికులుగా, టూరిజం, ట్రాన్స్‌పోర్ట్, ప్రయివేటు ఆఫీసులు, కన్సల్టెన్సీలు, ఇంటి పని లాంటి రంగాల్లోనే కొద్దిమంది ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. 1993 నుండి 2012 వరకు దేశవ్యాప్తంగా వస్తూత్పత్తి రంగంలో కేవలం 60 లక్షల ఉద్యోగాలు మాత్రమే కొత్తగా వచ్చాయి. మన రాష్ట్రంలో 2016, 2017, 2018 సంవత్సరాల్లో వరుసగా విశాఖలో సిఐఐ భాగస్వామ్యంతో ప్రపంచ పారిశ్రామిక సదస్సులు జరిగాయి. ఒక్క 2017 లోనే రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రైవేట్ కంపెనీల మధ్య రూ.10.54 లక్షల కోట్ల విలువ చేసే 655 ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందాల వల్ల 22 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 2023 మార్చి 3,4 తేదీలలో మరోసారి పారిశ్రామికవేత్తల అంతర్జాతీయ సదస్సును విశాఖపట్నంలో నిర్వహించింది. ఈ సదస్సు ద్వారా 2 లక్షల నుండి 10 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ సదస్సుల వల్ల కొత్తగా పెట్టుబడులు రాలేదు, ఉపాధి అవకాశాలు పెరగలేదు. వచ్చిన అరకొర పెట్టుబడులు సోలార్, విండ్ మిల్లు లాంటి విద్యుత్ ఉత్పత్తిలో వచ్చాయి. ఈ రంగాల్లో ఉపాధి అవకాశాలు అతి తక్కువ. కొద్దిమంది నిపుణులకు మహా నగరాల్లో ఐ.టి రంగం లాంటి సేవరంగాల్లో ఉపాధి దొరికింది. కాని పట్టణాల్లోని నైపుణ్యం లేని, లేదా అర్ధ నైపుణ్యం వున్న శ్రామికుల పరిస్థితి ఏమిటి? వీరికి పని కల్పించకుండా కొనుగోలు ఎలా పెరుగుతుంది? రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుంది ?

**కేరళ పట్టణ ఉపాధి హామీ పథకం**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లాగే కేరళ రాష్ట్రంలో వామపక్ష ప్రభుత్వం 'అయ్యంకాళి పట్టణ ఉపాధి హామీ పథకం' అమలు చేస్తున్నది. డైరెక్టరేట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ కేరళ విభాగం ద్వారా ఈ పథకం అమలవుతుంది. సంవత్సరంలో సరిపడ పనులు లేనప్పుడు ఈ పథకం ద్వారా కుటుంబానికి వంద రోజులు పని కల్పించి పేదలను ఆదుకోవడం లక్ష్యం. నివాసం వున్న కార్పొరేషన్, మున్సిపాలిటీలలో పేర్లు నమోదు చేసుకున్న 15 రోజులకు జాబ్ కార్డులు ఇవ్వడం, పని కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో పని కల్పించడం జరుగుతుంది. 5 కి.మీ లోపు పని చూయించలేకపోతే వేతన రేటుకు అదనంగా 10 శాతం వేతనం ఇస్తున్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న వారిలో 50 శాతం మంది మహిళలు. కేరళ తరహాలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణ ఉపాధి పథకాలను అమలు చేస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లో 'ముఖ్యమంత్రి యువ స్వాభిమాన్ యోజన', ఒడిషాలో 'ఉన్నతి పట్టణ వేతన ఉపాధి', జార?ండ్‌లో 'ముఖ్యమంత్రి శ్రామిక్ యోజన', హిమాచల్ ప్రదేశ్‌లో 'ముఖ్యమంత్రి శహరీ అజీవిక గ్యారంటీ యోజన', తమిళనాడులో 'తమిళనాడు అర్బన్ ఎంప్లాయిమెంట్ స్కీమ్' అమలవుతున్నాయి. రాష్ట్ర విభజనలో భాగంగా రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల అమలు, రాజధాని నిర్మాణం, పోలవరం నిర్వాసితుల సమస్య ఇలా ఏ ఒక్కటీ కేంద్రం నుండి సాధించలేని నిస్సహాయ స్థితిలో మన రాష్ట్ర పాలక, ప్రతిపక్షాలు వున్నాయి.

మరోవైపు వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో సాగు విస్తీర్ణం క్రమంగా తగ్గుతుంది. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు రాకపోవడంతో అనేక జిల్లాల్లో పంట సాగు బాగా తగ్గింది. దీనివల్ల పట్టణాలకు వలసలు పెరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పట్టణ పేదలకు పనులు కల్పించడాన్ని అత్యంత ప్రాధాన్యతాంశంగా ప్రభుత్వం గుర్తించాలి. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్రంతో పోరాడాలి. వైసిపి తన ఎం.పి ద్వారా పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పట్టణ ఉపాధి హామీ పథకం బిల్లు చట్టంగా రావడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి. ఇతర రాష్ట్రాల లాగా మన రాష్ట్రంలో పట్టణ ఉపాధి పథకాన్ని ప్రవేశ పెట్టాలి. నగదు బదిలీ పథకాలు అమలు చేసి అవే సర్వస్వం అనుకుంటే సరిపోదు. ప్రజలకు పనులు కల్పించి, ఆత్మాభిమానంతో జీవించేలా చూడాలి.

## నిప్పు నిద్దరోయింది!

అడవి కోయిలై వచ్చెనంట
తూటనే పాటల్లే మార్చి
కొమ్మ కొమ్మకు చేర్చెనంట
పాటనే ఉరుమల్లే జేసి

ఊరుఊరున ఉరిమెనంట
గాడితప్పిన గడిల నొసటన
చరమగీతిక రాసెనంట
వీరుడొక్కడు పుట్టినాడని
తెలుగు నేలే మురిసెనంట

మీసమోలే మెరిసినాడని
ఛాతిపొంగగ చాటెనంట!
కాలుకడిగి కాలిగజ్జెను
కానుకోలె ఇచ్చెనంట
ముల్లుగర్రను కట్నమిచ్చి
నల్లగొంగడి కప్పెనంట

విప్లవమ్మే విట్టలన్నతో
వియ్యమందిన వైనమంట!
పదులకాలము పదును పెట్టి
పాటనే ఖడ్గమ్ము చేసి
హెచ్చుతగ్గుల నిగ్గదీసిన

విచ్చుగొంతుక అలసిపోయెను
సెలవు కోరుతు నిష్క్రమించెను!
గుండె లోపల గుడిని కట్టి
పాటనే ఇక కొలుతుమంటని!
గద్దరన్న ఇక పాటరూపునే

ముద్దరోలే నిలుచునంటని!
మాట ఇస్తిమి నమ్మి సెలవిక!
వేలగొంతుకలై వచ్చు నమ్మిక
వీరుడా! పోయిరమ్మిక!

– ప్రతాప చంద్రశేఖర్

## మణి ప్రవాళం

ఉఖ్రుల్ కొండపై మళ్లీ విరబూస్తాయా,
షిరోయ్ లిల్లీలు?
మరి, పరిమళానికి థంగ్–టా
ఆత్మరక్షణ కల్పించేనా కత్తి ఝుళిపించి?
తెల్లనివో, నల్లనివో మేఘాలు
ఈశాన్య ఆకాశంలో మళ్లీ
కమ్ముకుంటాయా?

మరి, ఆగంతుకులు పగులగొట్టిన
చంద్రుడ్ని
లోక్టక్ లేక్‌పై వేలాడదీసేదెవరు?
వెన్నెలను నెమరేసుకునే ఇంఫాల్ నది
మలుపు మలుపులో ముఖం
దాచుకుంటోంది
మరి, తేలే ఫుండిస్ ద్వీపాలపై వెళ్లి

వెలిగించగలరా ఎవరైనా చిరుదివ్వెలు?
భయం ముసురు కమ్మిన తోటలో
చెంగున ఎగిరే లేళ్ల గుంపు
మాంస ఖండాలై తెగిపడుతోంది
మరి, రాసలీల నాట్యాలిక చేసేదెవరు?
పంజరమెరుగని నాంగిన్ పక్షి
పొదవాటి తోకను దాచుకోలేక
ఒడలు ఎరుపెక్కి కమిలిపోతోంది
మరి, ఆ కన్నీటికి దోసిలి ఒగ్గేదెవరు?
భరతమాత సిగలో తురిమిన

బంగరు భూమి బుగ్గిబుగ్గయిపోతోంది
మరి, అభిషేక ప్రియులై
జడలు విప్పి తాండవమాడేదెవరు?
పదచిత్ర అర్థాల గురించి
ప్రాథేయపడకండి
నిస్సిగ్గుగా అబద్ధం తొడలు కొడుతోంది
మరి, నిజం కోసం నివురై నగ్నంగా
నిలిచేదెవరు?

– దేశరాజు

## రియల్ బూమ్..

# ఈస్ట్ ఆర్ వెస్ట్... వాపా...? బలుపా..?


హైదరాబాద్, ఆగస్టు 13 :ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరుగులు పెడుతోంది. పశ్చిమ, నైరుతీ హైదరాబాద్ నగర శివార్లు ఐటీ సంస్థల ఏర్పాటుతో న్యూయార్క్ వంటి సిటీలను తలపించేలా అభివృద్ధి చెందింది. పదుల సంఖ్యలో నిర్మాణమైన ఫ్లై ఓవర్లతో మాధాపూర్, మైండ్ స్పేస్, కొండాపూర్; గచ్చిబౌలి, మణికొండ, నానక్‌రామ్‌గూడా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, కొల్లూరు, వట్టినాగుల పల్లి, శేరిలింగంపల్లి, నార్సింగి వంటి ప్రాంతాల రూపురేఖలు గత తొమ్మిదేళ్ళలో సమూలంగా మారి పోయాయి.తెలంగాణ విడిపోతే హైదరాబాద్ నగరం నుంచి సగం జనాభా వెళ్ళిపోతుందని, నగర అభివృద్ధి కుంటుపడుతుందని మరీ ముఖ్యంగా రియల్ ఎస్టేట్ ఒక్కసారిగా కుదేలైపోతుందని చాలా మంది రాష్ట్ర విభజన జరిగే దాకా చెబుతూ వచ్చారు. అయితే దానికి భిన్నంగా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరుగులు పెడుతోంది. పశ్చిమ, నైరుతీ హైదరాబాద్ నగర శివార్లు ఐటీ సంస్థల ఏర్పాటుతో న్యూయార్క్ వంటి సిటీలను తలపించేలా అభివృద్ధి చెందింది. పదుల సంఖ్యలో నిర్మాణమైన ఫ్లై ఓవర్లతో మాధాపూర్, మైండ్ స్పేస్, కొండాపూర్; గచ్చిబౌలి, మణికొండ, నానక్‌రామ్‌గూడా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, కొల్లూరు, వట్టినాగుల పల్లి, శేరిలింగంపల్లి, నార్సింగి వంటి ప్రాంతాల రూపురేఖలు గత తొమ్మిదేళ్ళలో సమూలంగా మారిపోయాయి. వాహనాల సంఖ్య లక్షల్లో పెరుగుతండడంతో ఒకప్పుడు విశాలంగా కనిపించిన ఔటర్ రింగు రోడ్డు ఇపుడు ఇరుకుగా మారుతోంది. ముందుగా మాధాపూర్ హైటెక్ సిటీ.. ఆ తర్వాత మెల్లిగా మైండ్ స్పేస్ మీదుగా నానక్‌రామ్‌గూడ దిశగా ఐటీ సంస్థలు విస్తరించాయి. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచి ప్రతీ సంస్థకు హైదరాబాద్ సిటీలో ఓ బ్రాంచీ వుందంటే అతిశయోక్తి కాదు. ఇంకా వెల్లువెత్తుతున్న ఐటి సంస్థ పెట్టుబడుల కారణంగా పశ్చిమ, నైరుతి హైదరాబాద్ శివార్లలో భూముల లభ్యత తగ్గిపోతోంది. దాంతో ఔటర్ రింగు రోడ్డుకు అవతల కూడా ఐటి సంస్థలకు భూములను కేటాయించడం మొదలైంది. కోకాపేట పరిధిలో ప్రస్తుతం నిర్మాణమవుతున్న నియో పోలిస్ మరో గేమ్ చేంజర్ కాబోతోంది. నియోపోలిస్ పూర్తయితే ఆ దిశగా శంకర్ పల్లి వరకు నగరం శరవేగంగా విస్తరించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ క్రమంలోనే హెచ్ఎండీఏ రోడ్ల విస్తరణ ప్రణాళికను అమలు చేస్తోంది. ఈక్రమంలో తాజాగా కోకాపేట, బుద్వేల్ ప్రాంతాల్లో ప్రభుత్వం భూములను వేలం వేసింది. ఈ రెండు వేలం పాటల్లో పలు నిర్మాణ రంగ సంస్థలు పోటీకి దిగి భూములను వందల కోట్లల్లో కొనుగోలు చేశాయి. అప్‌సెట్ ప్రైస్‌ని దాటేసి భూములు వందల కోట్లలో అమ్ముడయ్యాయి. కోకాపేటలో అయితే ఎకరం కనీసం ధర 25 కోట్ల రూపాయలుగా హెచ్ఎండీఏ నిర్ణయించగా.. ఏకంగా 100 కోట్ల 75 లక్షలకు ఒక ఎకరం చొప్పున



వేలంలో అమ్ముడయ్యాయి.ఒకవైపు ఐటీ సంస్థలు పోటీ పడుతూ వుండడం, ఆ సంస్థల్లో పెరిగిపోతున్న ఉద్యోగులకు వసతి సౌకర్యాల కల్పన కోసం రియల్ ఎస్టేట్ సంస్థలు పెద్ద ఎత్తున స్కైస్క్రాపర్ల వంటి బహుళ అంతస్తుల అపార్ట్ మెంట్స్ నిర్మిస్తూ వుండడంతో హైదరాబాద్ నగర నైరుతి, పశ్చిమ దిశగా శరవేగంగా విస్తరిస్తోంది. దానికి అనుగుణంగానే భూముల రేట్లు గణనీయంగా పెరిగిపోతున్నాయి. దీనికి హైదరాబాద్ సిటీ ఐటీ సంస్థలను, రియల్ ఎస్టేట్ డెవలపర్లను ఆకట్టుకుంటూనే ఉంది. హైదరాబాద్ సిటీలో భూములు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి అనడానికి కోకాపేట్, బుద్వేల్ ప్రాంతాల్లో వేలం పాటలే నిదర్శనం. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఒక్క కోకాపేట ప్రాంతంలో 45 ఎకరాల భూమిని వేలం వేయడం ద్వారా సుమారు 3,300 కోట్ల రూపాయలను ఆర్జించింది. దీనికి కారణం కోకాపేట పరిసరాల్లో చాలా పెద్ద ఐటి కంపెనీలు తమ ప్రాంగణాలను ఏర్పాటు చేసుకోవడమేనని విశ్లేషకులు అంటున్నారు. ఎంఎస్ఎన్ ఫార్మాకెమ్ ప్రైవేట్ లిమిటెడ్, నవత్రీస్ ఇన్వెస్ట్‌మెంట్స్, రాజపుష్ప ప్రాపర్టీస్, బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్, డి బ్లూయోక్ అండ్ పీ మంగత్రామ్, ప్రాపర్టీస్ ఎల్ఎల్పీ, హ్యాపీ హైట్స్ నియోపోలిస్ వంటి సంస్థలు తమ కంపెనీల అభివృద్ధి కోసం హైదరాబాద్ భూములను వందల కోట్లకు కొనుగోలు చేశాయి. మరోవైపు సివిక్ అథారిటీ కోకాపేట్‌లోని నియోపోలిస్‌లో ఓపెన్ ప్లాట్లకు కూడా ఈ-వేలం నిర్వహించింది. ఈ వేలం ద్వారా హెచ్ఎండీఏకు 1,586.50 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఆగస్టు 10వ తేదీన నైరుతి హైదరాబాద్ ప్రాంతంలోని బుద్వేల్‌లో భూములను హెచ్ఎండీఏ వేలం వేయగా అనూహ్య స్పందన వచ్చింది. అయితే కోకాపేట లాగా ఎకరం వంద కోట్ల కాకపోయినా మొత్తం వంద ఎకరాలను వేలం వేస్తే ఏకంగా 3,625 కోట్ల రూపాయల ఆదాయం హెచ్ఎండీఏకు సమకూరింది. అంటే భూములను అమ్ముకోవడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోకాపేట, బుద్వేల్ కలిపి ఏకంగా ఏడు వేల కోట్ల రూపాయలను కేవలం పది రోజుల వ్యవధిలో సమకూర్చుకుందన్నమాట. కోకాపేట స్థాయిలో బుద్వేల్ వేలం సాగకపోయినప్పటికీ ఆదాయం మాత్రం బాగానే సమకూరింది. ముందుగా ఆశించిన దానికంటే డబుల్ ఆదాయం రావడంతో హైదరాబాద్ భూములకున్న డిమాండ్ ఏమిటో అర్థమైపోయింది. నగర శివార్లలోని రాజేంద్ర నగర్ సమీపంలో వున్న బుద్వేల్ కొండ మీద వంద ఎకరాల భూములను రెండు సెషన్లలో వేలం వేశారు. వంద ఎకరాల భూమిని మొత్తం 14 ప్లాట్లుగా విభజించి వేలం నిర్వహించారు. మార్నింగ్ సెషన్‌లో మొత్తం 7 ప్లాట్లకు ఈ-వేలం నిర్వహించగా 2 వేల 57 కోట్లకు అవి అమ్ముడయ్యాయి. మధ్యాహ్నం సెషన్‌లో మరో ఏడు ప్లాట్లు వేలం వేశారు. వాటికి 1,568 కోట్లు వచ్చాయి. వీటిలో 15 నెంబర్ ప్లాటు అత్యధికంగా ఎకరం 41.75 కోట్లు పలికింది. 15వ ప్లాటులో మొత్తం 7.16 ఎకరాల భూమి వుంది. 298.93 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. రియల్ ఎస్టేట్ పరంగా బుద్వేల్ అత్యంత కీలకం కావడం వల్లనే సంస్థలు పోటీ పడి మరీ బిడ్లు వేసినట్లు అర్థమవుతోంది. ఈ ప్రాంతానికి సమీపం నుంచి త్వరలో రాయదుర్గం-శంషాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైలు మార్గం నిర్మాణం కాబోతోంది. స్ట్రాటెజికల్లీ ఈ ప్రాంతం కీలకమని భావించడం వల్లనే భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ ప్రాంతంలో విల్లాలు, హై లెవెల్ అపార్ట్‌మెంట్ల నిర్మాణం జరిగితే పక్కనే వున్న హిమాయత్ సాగర్ వ్యూ సూపర్‌గా వుంటుందని అంటున్నారు.ఓవైపు కోకాపేట, మరోవైపు బుద్వేల్ భూములు వందల కోట్ల రూపాయలకు అమ్ముడవడంతో హైదరాబాద్ సిటీలోని రియల్ ఎస్టేట్ సంస్థలు దానికి సొమ్ము చేసుకునేందుకు అప్పుడే రంగంలోకి దిగాయి. రియల్ ఎస్టేట్ సంస్థలు తమ వెంచర్లను అమ్ముకోవడానికి ఈ వేలం పాటకు సంబంధించిన న్యూస్ క్లిప్పింగులను విస్తృతంగా వాడుకోవడం మొదలైంది. ఈ ట్రెండు కోకాపేట వేలం నాడే మొదలైనా.. తాజాగా బుద్వేల్ భూముల వేలం తర్వాత మరింత ఊపందుకుంది. నైరుతి, పశ్చిమ హైదరాబాద్ శివార్లలో నగర విస్తీర్ణం చేవెళ్ళ, శంకర్‌పల్లి, సంగారెడ్డి మీదుగా సదాశివపేట దాకా పెరిగే సంకేతాలు కనిపిస్తున్నాయి. దానికి తోడు ఇటీవల జరిగిన తెలంగాణ కేబినెట్ భేటీలో మెట్రో రైలును ఏకంగా 415 కిలోమీటర్ల మేర విస్తరించాలని నిర్ణయించారు. దానికి అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరుగుతోంది. ముందుగా ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని భావిస్తున్నారు. ప్రస్తుత మెట్రోని నిర్మించిన ఎల్ అండ్ టీకే ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణ బాధ్యతలను అప్పగిస్తారని తెలుస్తుంది. సెప్టెంబర్ నెలలో నిర్మాణ పనులకు శ్రీకారం చుడతారని అంటున్నారు. సిటీ నుంచి నలుమూలలా ఔటర్ రింగు రోడ్డు దాకా మెట్రో రైలు వేయాలని తలపెట్టిన నేపథ్యంలో వచ్చే నాలుగైదు సంవత్సరాలలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్‌కు రెక్కలు రావడం ఖాయంగా వుంది. దానికితోడు రియల్ ఎస్టేట్ సంస్థల జిమ్మిక్కులు తోడైతే భూముల ధరలతోపాటు ప్లాట్లు, ఫ్లాట్లతోపాటు కమర్షియల్ స్పేసెస్ ధరలు ఆకాశాన్నంటడం తప్పనిసరిగా కనిపిస్తోంది.

# కాంగ్రెస్ లో గెలుపు ధీమా..!

హైదరాబాద్, ఆగస్టు 13:రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ప్రధాన పార్టీలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో బిజీ అవుతున్నాయి. ఇదే సమయంలో గతంలో జరిగిన తప్పులను సమీక్షించుకుంటున్నాయి. ఈ విషయానికొస్తే... కాంగ్రెస్ పార్టీ ఓ అసెంబ్లీ సీటు విషయంలో సీరియస్ గా ఆలోచిస్తోంది. త్వరలోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల యుద్ధం మొదలుకాబోతుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు... వ్యూహాలు, ప్రతివ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. పోటీలో నిలిచి గెలిచే వారి జాబితాను కూడా రెడీ చేసుకునే పనిలో పడ్డాయి. కీలకమైన స్థానాల విషయంపై కూడా మేథోమథనం చేస్తున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే... ఇప్పటికే ఎన్నికల మూడ్ లోకి వెళ్లిన పార్టీలన్నీ ప్రత్యర్థిని ఢీకొట్టే దిశగా అడుగులు వేస్తున్నాయి. అయితే గత ఎన్నికల్లో తీసుకున్న నిర్ణయాల కారణంగా... ప్రధాన పార్టీలు చేజేతులా సీట్లను కోల్పోయాయి. ఈ విషయానికొస్తే రంగారెడ్డి జిల్లాలోని ఓ అసెంబ్లీ సీటు విషయంలో మాత్రం కాంగ్రెస్ ఏకంగా రెండుసార్లు బోల్తాపడిపోయింది. ఫలితంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం...ఆ సీటులో పక్కాగా హస్తం జెండాను ఎగరవేయాలని గట్టిగా భావిస్తోంది. మరోవైపు అధికార పార్టీ కూడా... మరోసారి గెలవాలని భావిస్తుండగా... కమలం పార్టీ కూడా బలమైన అభ్యర్థిని దింపాలని చూస్తోంది. దీంతో అక్కడి రాజకీయం రసవత్తరంగా మారింది.ఇబ్రహీంపట్నం..... ఇది ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గం.



భువనగిరి పార్లమెంట్ సీటు పరిధిలో ఉంటుంది. గత చరిత్ర చూస్తే కాంగ్రెస్ పార్టీకి ఈ సీటు కంచుకోటగా ఉండేది. ఆ తర్వాత కామ్రేడ్లకు అడ్డాగా మారింది. పొత్తులు, రాజకీయ పరిస్థితులతో ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ పాగా వేసింది. ఓ రకంగా చెప్పాలంటే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం... తెలుగుదేశం పార్టీ అడ్డాగా మారింది. ఇక రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా ఇక్కడ టీడీపీ జెండానే ఎగిరింది. అయితే టీడీపీ నుంచి గెలిచిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి... బీఆర్ఎస్ గూటికి చేరారు. 2018 ఎన్నికల్లో గులాబీ పార్టీ నుంచి బరిలో ఉండి... మరోసారి గెలిచి ఇదే సీటు నుంచి హ్యాట్రిక్ విజయం అందుకున్నారు. నిజానికి ఈ సీటును 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకునే అవకాశం ఉన్నప్పటికీ.. చేజార్చుకుంది. అభ్యర్థి ఎంపిక విషయంపై స్పష్టమైన విధానం లేకపోవటమే ఇందుకు కారణమైంది.రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున క్యామ మల్లేశ్ బరిలో నిలిచారు. టీడీపీ తరపున మంచిరెడ్డి కిషన్ రెడ్డి , బీఆర్ఎస్ నుంచి చంద్రశేఖర్ రెడ్డి పోటీలో ఉన్నారు. అయితే నిజానికి టికెట్ కోసం కాంగ్రెస్ నేత మల్ రెడ్డి రంగారెడ్డి గట్టిగా పోటీ పడ్డారు. కానీ నియోజకవర్గంలో బీసీల ఓట్లు ఎక్కువగా ఉండటంతో... బీసీ సామాజికవర్గానికి చెందిన క్యామ మల్లేశ్ కు టికెట్ దక్కింది. అయితే ఈయనకు మల్ రెడ్డి రంగారెడ్డి వర్గం మద్దతుగా నిలవలేదు. టికెట్ దక్కకపోవటంతో మల్ రెడ్డి కూడా ఈ ఎన్నికలను పెద్దగా పట్టించుకోలేదు. పైగా తన సోదరుడు మల్ రెడ్డి రాంరెడ్డిని స్వతంత్ర అభ్యర్థిగా నిలిపారు. దీంతో కాంగ్రెస్ ఇంటిపోరు రచ్చకెక్కినట్లు అయింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న క్యామ మల్లేశ్ కు 36,865 ఓట్లు దక్కగా... స్వతంత్ర అభ్యర్థిగా ఉన్న మల్ రెడ్డి రంగారెడ్డికి 37341 ఓట్లు రాగా... సెకండ్ ప్లేస్ లో నిలిచారు. టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మంచిరెడ్డికి... 48,397 ఓట్లు రావటంతో... పది వేలకుపైగా ఓట్ల తేడాతో విజయం సాధించారు. నిజానికి కాంగ్రెస్ పార్టీలోని నేతలు... ఒకే తాటిపైకి వచ్చి పని చేస్తే.... ఫలితం మరోలా ఉండేదని ఇప్పటికి చాలా మంది అభిప్రాయ పడుతుంటారు. 2014 ఎన్నికల్లో చేజేతులా సీటును వదులుకోగా... ఇక 2018 ఎన్నికల్లో మరో పరిణామం చోటు చేసుకుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ పొత్తు పెట్టుకోవటంతో ఇబ్రహీంపట్నం సీటును టీడీపీ తీసుకుంది. ఈ సీటుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న మల్ రెడ్డి రంగారెడ్డి... ఆగ్రహానికి లోనయ్యారు.పార్టీ అధినాయకత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా.... బీఎస్పీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మంచిరెడ్డి కిషన్ రెడ్డి పోటీ చేయగా... కాంగ్రెస్, టీడీపీ కూటమి అభ్యర్థిగా సామ రంగారెడ్డి రేసులో నిలిచారు. అయితే మంచిరెడ్డికి 72,581 ఓట్లు రాగా... బీఎస్పీ నుంచి బరిలో ఉన్న మల్ రెడ్డి గట్టి పోటీనిచ్చారు. 72,205 ఓట్లు సాధించగా... కేవలం 376 ఓట్ల తేడాతో ఓడిపోయారు. కూటమి అభ్యర్థిగా ఉన్న సామ రంగారెడ్డికి 18వేల ఓట్లు వచ్చాయి. నిజానికి మల్ రెడ్డి... కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తే... ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిచే అవకాశం ఉండేది. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ 2014, 2018 ఎన్నికల్లో సెల్ఫ్ గోల్ వేసుకున్నట్లు అయింది. గడిచిన రెండు ఎన్నికల్లో స్వయం తప్పిదాలతో గెలిచే సీటును వదులుకున్న కాంగ్రెస్... ఈసారి మాత్రం పక్కాగా అడుగులు వేస్తోంది. మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గంలో గట్టిగా తిరుగుతున్నారు. ఈసారి విజయం తనదేనన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. దాదాపు కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనే పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈసారి బీజేపీ నుంచి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బరిలో ఉండే ఛాన్స్ ఉంది. ఇక్కడ బీసీల ఓట్లు ఎక్కువగా ఉండటంతో.... ఆయనకు కలిసొచ్చే అంశంగా ఉంది. ఇదే జరిగితే.... త్రిముఖ పోటీ తప్పేలా లేదు.

## అగ్ని (వన్ని) కులక్షత్రియ యూత్ ఫోర్స్ రాయలసీమ ప్రాంత గౌరవాధ్యక్షులుగా ఎ.బలరాం



పీలేరు, ప్రజాపాలన ప్రతినిధి: అగ్ని (వన్ని) కులక్షత్రియ యూత్ ఫోర్స్ రాయలసీమ ప్రాంత గౌరవాధ్యక్షులుగా పీలేరు పట్టణానికి చెందిన ఎ.బలరాం నియమితులయ్యారు.ఈ మేరకు శనివారం విజయవాడ ఆటోనగర్ లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికులక్షత్రియ యూత్ ఫోర్స్ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నాగిడి సాంబశివరావు గారి నుండి నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాయలసీమ ప్రాంతంలో నివాసము ఉండు అగ్ని వన్నె కుల క్షత్రియులు అలాగే పల్లి రెడ్డి, పల్లి కాపు, వన్నె రెడ్డి,వన్నెకాపు,వన్నియర్,పల్లి అను అగ్నికుల క్షత్రియుల గా,వన్నె కుల క్షత్రియుల గా స్థిరపడడం జరిగింది.వివిధ పేర్లతో స్థిరపడిన కారణం చేత వీరికి కుల సర్టిఫికెట్లు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతోంది.అటువంటి సమస్యలను మా దృష్టికి తీసుకుని వస్తే స్థానిక అధికారులను,కుల సంఘ నాయకులను సంప్రదించి వారికి తగిన న్యాయం చేయడం జరుగుతుంది.




**అగ్ని (వన్ని) కులక్షత్రియ యూత్ ఫోర్స్ చంద్రగిరి నియోజకవర్గ అధ్యక్షులుగా దామలచెరువుకు చెందిన వి. శివాజీ నియమితులయ్యారు.ఈ మేరకు శనివారం విజయవాడ ఆటోనగర్ లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికులక్షత్రియ యూత్ ఫోర్స్ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నాగిడి సాంబశివరావు గారి నుండి నియామక పత్రం అందుకున్నారు.**

# షర్మిల ఏపీకా.. తెలంగాణకా..?



విజయవాడ, ఆగస్టు 13 :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి కుమార్తె, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సోదరి.. వైఎస్ షర్మిల కారణాలు ఏవైనా, రెండేళ్ళ క్రితం తెలంగాణ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ ( వైఎస్సార్ టీపీ) ఏర్పాటు చేశారు. తెలంగాణలో వైఎస్ పాలన అందిస్తామని ప్రజల్లోకి వెళుతున్నారు. అయితే, అప్పటి నుంచీ... ఆమె ఏపీ గురించి ఇసుమంతైనా పట్టించుకోలేదు. వైఎస్ రాజశేఖరరెడ్డి తెలంగాణ వాదాన్ని బలంగా వ్యతిరేకించిన సంగతి తెలంగాణ వాదులందరికీ తెలిసిందే. అటువంటి వ్యక్తి కుమార్తె.. తెలంగాణలో వైఎస్ పాలనను అందిస్తానంటూ రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించడమే విశేషం అనుకుంటే.. అంతటితో ఆగకుండా ఆమె సుదీర్ఘ పాదయాత్ర చేశారు. జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ తో విభేదించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన సమయంలో షర్మిల అన్నకు అండగా ఉన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ కే మద్దతు పలికారు. అక్రమాస్తుల కేసులో అన్న జగన్ రెడ్డి జైలుకు వెళ్ళినప్పుడు... ఆమె 'నేను జగనన్న వదిలిన బాణం' అంటూ మూడు వేల కిలోమీటర్ల పాద యాత్ర చేశారు. వైసీపీని బతికించారు. అయితే ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగనన్న వదిలిన బాణాన్ని జగనన్న వదిలేశారో .. లేదా బాణమే జగనన్నను వదిలేసిందో తెలియదు కానీ పుట్టింటిని వదిలి మెట్టినింటికి చేరుకున్నారు.తెలంగాణలో వైఎస్సార్ జెండా ఎగరేశారు. అప్పటి నుంచి ఆమె తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తనదైన ప్రత్యేక పంథాలో పోరాటం సాగిస్తున్నారు. పాదయాత్రలు చేస్తున్నారు. అయితే ఇప్పుడు షర్మిల త్వరలోనే, వైఎస్సారు టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే షర్మిల మాత్రం ఇంత కష్టపడి పార్టీని నడిపించిన తాను, పార్టీని ఎందుకు కాంగ్రెస్ లో విలీనం చేస్తానంటూ ఆ ప్రచారాన్ని ఖండిస్తున్నా.. ఆమె 'అడుగులు' మాత్రం విలీనం దిశగానే కదులుతున్నాయని పరిశీలకులు అంటున్నారు. అలాగే టీపీసీసీ నేతలు షర్మిల పార్టీ కాంగ్రెస్ లో విలీనం అన్న అంశంపై చర్చోపచర్చలు చేస్తున్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత ఆ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన తర్వాత కొద్ది రోజులు సాగిన ఈ ప్రచారం మధ్యలో కొంత బ్రేక్ తీసుకుంది. కానీ, ఇప్పుడు తాజాగా మరో మారు ఆ ప్రచారం జోరందుకుంది. అంతే కాదు షర్మిల చేరికకు ముహూర్తం కూడా ఖరారైందని అంటున్నారు. హస్తినలో సోనియాగాంధీ సమక్షంలో ఆమె కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీని విలీన ప్రకటన చేస్తారని చెబుతున్నారు. కాంగ్రెస్‌లోకి రావడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, ఏపీ నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే అక్కడ పార్టీ కొంతవరకు తేరుకోవడానికి ఉపయోగపడుతుందనే అభిప్రాయం తెలంగాణ కాంగ్రెస్ వర్గాలలో వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, అలాగే సీనియర్ నాయకుడు వీహెచ్ లు తెలంగాణ కాంగ్రెస్ లో షర్మిల వేలు పెడితే అంగీకరించేది లేదని ఇప్పటికే కుండబద్దలు కొట్టేశారు.అయితే పార్టీలో తమ ప్రాబల్యాన్ని పెంచుకుని, రేవంత్ రెడ్డికి చెక్ పెట్టేందుకు పావులు కదుతున్న.. భువనగిరి ఎంపీ కోమటి రెడ్డి వెంకటరెడ్డికి వైఎస్ ఫ్యామిలీపై ఉన్నగౌరవంతో షర్మిల కాంగ్రెస్ లోకి వచ్చి తెలంగాణలో క్రియాశీలంగా పని చేస్తే బీఆర్ఎస్ ను మరింత బలంగా ఢీకొనే అవకాశాలు మెరుగౌతాయని అంటున్నారు. దీనికి తోడు వైఎస్ కుటుంబానికి సన్నిహితుడైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ గూటికి చేరడంతో షర్మిలకు తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలలోకి రెడ్ కార్పెట్ పరిచినట్లే అయ్యిందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.అయితే కాంగ్రెస్ హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకొంటుంది, దీనిపై తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఎలా స్పందిస్తారు, అనేది తెలియ వలసి వుంది. అయితే పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాత్రం తాను పీసీసీ అధ్యక్షునిగా ఉన్నంత వరకు షర్మిలను గాంధీ భవన్ మెట్లు ఎక్కనీయనని భీషణ ప్రతిజ్ఞ చేశారు. అయితే, షర్మిల పైకి ఏమి చెప్పినా, నాలుగు దిక్కుల నుంచి గాంధీ భవన్ మెట్లు ఎక్కేందుకు చకచకా పావులు కదుపుతున్నారనే పరిశీలకులు అంటున్నారు. ఇక పోతే కాంగ్రెస్ అధిష్ఠానం, మరీ ముఖ్యంగా వైఎస్ ఆత్మగా అంతా చెప్పే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేవీపీ రామచంద్రరావు మాత్రం షర్మిల కాంగ్రె?స్ లో చేరి ఏపీ పగ్గాలు చేపట్టాలనీ, తద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ బలోపేతమయ్యే అవకాశలు ఉంటాయనీ భావిస్తున్నారు. ఆ దిశగా షర్మిలను ఒప్పించేందుకు తన వంతు ప్రయత్నాలు చేశారని కూడా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కర్ణాటక పీసీసీ చీఫ్, ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ మొదలు రాహుల్ గాంధీ వరకు, పొంగులేటి, కోమటి రెడ్డి మొదలు ఇతర సీనియర్ నాయకులు అందరితోనూ వైఎస్ కుటుంబ బంధాలను పునరుద్ధరించే ప్రయత్నాలు షర్మిల సాగిస్తున్నారు. గతంలో బెంగుళూరు వెళ్లి మరీ డీకేకు వెళ్లి మరీ అభినందనలు తెలిపిన షర్మిల, గతంలో ఎప్పుడు లేని విధంగా రాహుల్‌గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. ఈ పరిణామాలను గమనిస్తే, షర్మిల పాదాలు కాంగ్రెస్ దిశగా నడక సాగిస్తున్నాయన్నది తేటతెల్లమౌతోంది. అయితే.. వైఎస్ వారసురాలిగా.. ఆమె ఏపీలో ఎక్కువ ప్రభావం చూపగలుగుతారని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. జగన్ సర్కార్ విధానాల కారణంగా ప్రజలలో వైసీపీ పట్ల వ్యక్తమౌతున్న తీవ్ర వ్యతిరేకత.. షర్మిల కాంగ్రెస్ నాయకురాలిగా ఏపీలో అడుగుపెడితే అది కాంగ్రెస్ కు సానుకూలంగా మారుతుందని.. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్ వైపునకు మళ్లే అవకాశం ఉందని కాంగ్రెస్ హై కమాండ్ భావిస్తోంది.

## వడివడిగా క్రిస్ సిటీ అడుగులు...

నెల్లూరు, ఆగస్టు 13:జగన్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించదలచిన భారీ పారిశ్రామిక నగరం అభివృద్ధికి శ్రీకారం చుట్టబోతోంది. చెన్నై- బెంగళూరు పారిశ్రామిక కారిడార్ లో భాగంగా ఈ నగరాన్ని మూడు దశల్లో నిర్మించడం జరుగుతుంది. దీనికి సంబంధించిన మొదటి దశ అభివృద్ధికి పర్మిషన్ ఇచ్చింది.కృష్ణపట్నం నోడ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏపీఐఐసీతో కలిసి క్రిస్ సిటీ పేరుతో ఓ ప్రత్యేక కంపెనీని ఏర్పాటు చేసింది. ఈ క్రిస్ సిటీలో కొన్ని ప్రత్యేకతలున్నాయి. ఈ సిటీలో భారీ పరిశ్రమలతో పాటు వాక్ టు వర్క్ విధానంలో అక్కడే నివాసముండేలా ఓ నగరాన్ని కూడా నిర్మాణం చేపట్టింది.పరిశ్రమలతోపాటు అక్కడ ఉండే నివాస ప్రాంతానికి కూడా అత్యాధునిక వసతులు ఏర్పాటు చేస్తుంది. ఈ సిటీ మొత్తం 10,834.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటవుతుంది. ముందు దశలో రూ.1,503.16 కోట్లతో సుమారు 2,500 ఎకరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులిచ్చింది.ఈపీసీ విధానంలో క్రిస్ సిటీలో కీలక మౌలిక వసతుల కల్పనకు రూ. 1,021.41 కోట్ల విలువైన పనులకు ఏపీఐఐసీ త్వరలో టెండర్లు పిలవనుంది. 2022-23 ఎస్‌వోఆర్ ధరల ప్రకారం టెండర్లను పిలవనున్నట్లు అధికారులు మీడియాకి తెలిపారు. ఈ టెండర్లను జ్యుడిషియల్ ప్రివ్యూకు కూడా పంపినట్లు చెప్పారు. ఈ టెండర్లలో కాంట్రాక్టు పొందిన సంస్థ ఏదైతే ఉందో ఆ సంస్థ ఇక్కడ అవసరమైన మౌలిక వసతులన్నింటిని ఏర్పాటు చేసి వాటిని అభివృద్ధి చేయాల్సి ఉంటుంది.క్రిస్ సిటీలో మొత్తంగా 2,006 ఎకరాలు అందుబాటులో ఉండగా అందులో రహదారులుకు సుమారు 494 ఎకరాలు పోగా 2,006 ఎకరాలు అందుబాటులో ఉంటాయని అధికారులు అంచనా వేశారు. ఇందులో 872.7 ఎకరాలు పారిశ్రామిక అవసరాల కోసం వినియోగిస్తే..మిగిలిన ప్రాంతాన్ని వివిధ వసతుల కోసం వినియోగిస్తామని అధికారులు తెలిపారు.ఈ క్రిస్ సిటీ తొలి దశలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే 78,900 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. ఇందులో సుమారు 77,300 మంది అక్కడే నివాసం ఉంటూ ఈ సిటీలోనే పని చేస్తారని అధికారులు వివరించారు. దీనికి అనుగుణంగా సుమారు 21 వేల కుటుంబాలు నివాసం ఉండేలా గృహ సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు, స్కూల్స్, హాస్పిటల్స్, రవాణా వంటి సదుపాయాలను కూడా కల్పించనున్నారు. 3 సంవత్సరాలలో తొలి దశను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఏపీ ప్రభుత్వం సంకల్పించింది.

# సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న వైసీపీ



విజయవాడ, ఆగస్టు 13 :అధికారం చేతిలోకి వచ్చిన తర్వాత దాన్ని పోగొట్టుకోవాలని ఎవరూ అనుకోరు. నిలబెట్టుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తారు. మొదటి మూడేళ్లు ఎలా రాజకీయం చేసినా.. ఎలా పరిపాలన చేసినా.. చివరి రెండేళ్లు మాత్రం రాముడు మంచి బాలుడు తరహాలో.. ప్రభుత్వం చాలా మంచిది అనే భావన ప్రజలకు కల్పించడానికి శతవిధాలా ప్రయత్నాలు చేస్తారు. విపక్షాలు ఎంత రెచ్చగొట్టినా.. తమ ప్లస్ పాయింట్లను హైలెట్ చేయడానికే ప్రయత్నిస్తాయి. కానీ ఈ సంప్రదాయ రాజకీయానికి వైసీపీ అధినేత జగన్ బ్రేకిచ్చారు. ఎన్నికల చివరి వరకూ.. తనదైన ఉద్రిక్తతల రాజకీయం నడిపించేస్తున్నారు. దీంతో ప్రభుత్వ ప్లస్ పాయింట్లు చర్చల్లోకి రావడం లేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కానీ.. వైఎస్ఆర్‌సీపీ నేతల దుందుడుకు చర్యల వల్ల కానీ.. ఏపీలో ప్రభుత్వ పాలనా తీరుపై ఎప్పుడూ ఏదో ఓ వ్యతిరేక ప్రచారమే జరుగుతూ ఉంటుంది. గత వారమే తీసుకుంటే పుంగనూరు దాడులతో కలకలం రేగింది. తర్వాత చిరంజీవి ఏదో అన్నారని ఆయనపై విరుచుకుపడ్డారు. ఈ రెండు అంశాల్లోనూ ప్రభుత్వ తీరు సామాన్యుల్లో .. విస్మయానికి గురి చేసింది. గత నాలుగేళ్లుగా అమరావతి దగ్గర నుంచి పోలవరం వరకూ అన్ని విషయాల్లోనూ ఎప్పుడూ ఏదో ఓ వివాదం వెంటాడుతూనే ఉంది. విపక్ష పార్టీలపై దాడులు, కేసులు.. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి వంటివి కూడా హైలెట్ అయ్యాయి. అయితే ఎన్నికలు దగ్గర పడుతున్నా అవే ఉద్రిక్తలు కనిపిస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం ఏకైక లక్ష్యం సంక్షేమం. అభివృద్ధిని పెద్దగా పట్టించుకోలేదు. ప్రజలందరి ఇళ్లకూ పథకాలు అందించడమే టార్గెట్ గా పెట్టుకుంది. దీన్ని ప్రచారం చేసుకోవడానికి మూడేళ్ల కిందటి నుంచి ప్రణాళికలు రూపొందించుకుంది. గడప గడపకూ మన ప్రభుత్వం, స్పందన, జగనన్న సురక్ష, జగనన్నకు చెప్పుకుందాం.. ఇలా వరుస కార్యక్రమాలు ప్లాన్ చేశారు. కానీ ఎప్పుడూ అవి హైలెట్ కాలేదు. ఎక్కడైనా ప్రజలు ప్రజా ప్రతినిధుల్ని నిలదీస్తే అవే హైలెట్ అయ్యాయి. అదే సమయంలో బటన్ నొక్కే సభల్లో కూడా సీఎం జగన్ తన సంక్షేమ పథకాల గురించి పైపైన చెప్పుకుని మిగతా సమయం అంతా విపక్షాలను విమర్శించడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. దాంతో ఆ మాటలే హైలెట్ అవుతున్నాయి. అందుకే ఇప్పటి వరకూ ప్రభుత్వ పథకాల ప్రభావం ప్రజలపై ఎంత ఉందనేదానిపై రాజకీయవర్గాలు అంచనాకు రాలేకపోతున్నాయి. రాజకీయాల్లో కక్ష సాధింపులు అనేవి.. వేధింపులకు గురయ్యే వారికి ఓ అద్భుతమైన అవకాశాన్ని ఇస్తాయి. ఎందుకంటే ప్రజలు సానుభూతి చూపిస్తారు. అందుకే ఎక్కడైనా రాజకీయ పార్టీలు .. ప్రత్యర్థులపై వేధింపులకు పాల్పడే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తాయి. ఇబ్బంది పెట్టాలని అనుకుంటాయి కానీ.. ప్రజల నుంచి సానుభూతి లభించే అంతగా చేయాలని అనుకోవు. కారణం ఏదైనా.. గత నాలుగేళ్లుగా ఏపీలో విపక్ష పార్టీ నేతలపై ఎప్పుడూ జరగనన్ని దారుణాలు జరిగాయని.. రాజకీయంగా ప్రభుత్వం మారితే అధికార పార్టీ నేతలు ఇబ్బంది పడుతారన్న చర్చ జరుగుతోంది. మొత్తంగా రాజకీయాల్లో చర్చ అంతా.. వైసీపీ పాలనలోని మైనస్‌లపై నే సాగుతోంది ..కానీ వైసీపీ నమ్ముకున్న పథకాలు.. సంక్షేమంపై మాత్రం సాగడం లేదు. దీనికి ఆ పార్టీ చేసుకున్న స్వయంకృతమే కారణం.

# ఆత్మకూరు బ్యాంక్ నుంచి డబ్బులు మాయం



కర్నూలు, ఆగస్టు 13: సైబర్ నెరగాళ్ల రెచ్చిపోతున్నారు. విశాల్ నటించిన అభిమన్యుడు సినిమాను తలపించేలా ఖాతాదారుల ప్రమేయం లేకుండా అకౌంట్లో నుండి డబ్బులను మాయం చేస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్. కొత్తపల్లిలోని ఎస్బీఐ బ్యాంక్ కు చెందిన పలు ఖాతాదారుల అకౌంట్‌లో ఈనెల 5 నుండి ఆత్మకూరు పరిసర ప్రాంతాల్లో ఇప్పటివరకు సుమారు 70 మంది ఖాతాదారుల నుండి లక్షల రూపాయలలో డబ్బులు విత్ డ్రా కావడంతో బాధితులు బ్యాంకులు, పోలీస్ స్టేషన్ చుట్టూ పరుగులు తీస్తున్నారు. కష్టపడి సంపాదించి దాచుకున్న సొమ్మును బ్యాంకుల్లో తమకు తెలియకుండానే సైబర్ నేరగాళ్లు దోచుకోవడంతో ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వ పథకాల కోసం, ఆధార్ అప్డేట్, ఇతర అవసరాల కోసం వేసిన వేలిముద్రలను అక్రమంగా ఉపయోగించుకుని పేదలు, నిరక్షరాస్యులను టార్గెట్ చేస్తూ వారి అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను సైబర్ నేరగాళ్ల కొల్లగొడుతున్నారు.తాము డబ్బు తీసుకోకున్నా.. ఖాతాలు నుంచి నగదు విత్ డ్రా చేసినట్లు మొబైల్ ఫోన్లకు సందేశం రావడంతో బాధితులు బ్యాంకులకు, పోలీస్ స్టేషన్ చుట్టూ పరుగులు తీస్తున్నారు. ఖాతాదారులు బ్యాంకుల వద్దకు వెళ్లి విచారిస్తే వినియోగదారుల సేవా కేంద్రాల ద్వారా డబ్బులు తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఇటీవల చాలామంది మహిళల ఖాతాల్లో అమ్మ ఒడి నగదు జమైంది. చాలామంది సీఎస్పీ కేంద్రాలకు వెళ్లి డబ్బులు తీసుకున్నారు. బ్యాంకుల్లో రద్దీ అధికంగా ఉండటం, సర్వర్లు పని చేయకపోవడంతో కొందరు సీఎస్పీ కేంద్రాలను సంప్రదించారు. ఇలా ప్రభుత్వ పథకాల కోసం, ఆధార్ అప్డేట్ చేసుకునే సమయంలో వేలిముద్రలు వేశామని కొంతమంది బాధితులు చెబుతున్నారు. వారి ఆధార్, వ్యక్తిగత వివరాలు బహిర్గతం కావడంతో ఆధునిక సాంకేతికను వినియోగించి వేలిముద్రలు చోరీ చేసి నగదు తస్కరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. మరికొందరు స్థలాలు పొలాల రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రేషన్‌లో వేలిముద్రలు వేసామని అక్కడ ఏమైనా పొరపాటు జరిగిందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.కష్టపడి సంపాదించి బ్యాంకుల్లో దాచుకున్న సొమ్మును తమకు తెలియకుండానే ఇతరులు దోచుకోవడంతో ఖాతాదారులు కలవరం చెందుతున్నారు. ప్రభుత్వ పథకాల కోసం, ఆధార్ అప్డేట్, ఇతర అవసరాల కోసం వేసిన వేలిముద్రలను అక్రమంగా ఉపయోగించుకుని తాము డబ్బు తీసుకోకున్నా.. ఖాతాల నుంచి నగదు విత్ డ్రా చేసినట్లు మొబైల్ ఫోన్లకు సందేశం రావడంతో బాధితుల బ్యాంకులకు పరుగులు తీస్తున్నారు. ఆత్మకూరు పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలువురి బ్యాంకు ఖాతాల నుంచి వరుసగా మూడు రోజులపాటు నగదు తీసుకున్నారు. ఒక్కొక్కరి ఖాతా నుంచి రూ.6,500 రూ.7,000, రూ.9000 రూ.11,000, రూ.20,000 తీసుకున్నారు.మండలంలోని బైర్లూటి, నాగలూటి గూడేలకు చెందిన నలుగురు ఖాతాల నుంచి 30 వేలు, రూ.40 వేలు, రూ.50 వేలు జిల్లా చొప్పున దోచుకున్నారు. ఖాతాదారుల్లో ఇప్పటి వరకు సుమారు 70 మంది బాధితులను ఉన్నట్టు సమాచారం.. ఖాతాదారులు బ్యాంకుల వద్దకు వెళ్లి విచారిస్తే వినియోగదారుల సేవా కేంద్రాల ద్వారా డబ్బులు తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఇటీవల చాలామంది మహిళల ఖాతాల్లో అమ్మఒడి నగదు సీఎస్పీ కేంద్రాలకు వెళ్లి డబ్బులు తీసుకున్నారు. బ్యాంకుల్లో రద్దీ అధికంగా ఉండటం, సర్వ పని చేయకపోవడంతో కొందరు సిఎస్పీ కేంద్రాలను సంప్రదించారు. ఇలా ప్రభుత్వ పథకాల కోసం, ఆధార్ అప్డేట్ చేసుకునే సమయంలో వేలిముద్రలు వేశామని చొప్పున కొంతమంది బాధితులు చెబుతున్నారు. ఆధార్, వ్యక్తిగత వివరాలు బహిర్గతం కావడంతో ఆధునిక వినియోగించి వేలిముద్రలు చోరీ చేసి నగదు తస్కరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. కొసమెరుపు ఏమిటంటే ఆత్మకూరు ఎస్బీఐ లో పనిచేస్తున్న పీల్డ్ అపిసర్ ఇంట్లో నలుగురి ఖాతల నుండి అమౌంట్ కట్ కావడం విశేషం.

# రూ.25 లకు వచ్చేసిన టమోట

తిరుపతి, ఆగస్టు 13:వారం క్రితం టమాట కొనాలంటేనే సామాన్యుడు బెంబేలెత్తిపోయాడు. కిలో టమాట ధర ఏకంగా రూ.250 నుంచి రూ.300 వరకు పలికింది. 15 రోజులకు ముందు దేశంలోని పలు ప్రాంతాల్లో దాదాపు ఇలాంటి పరిస్థితే ఉంది. కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. వరకు భారీగా పెరిగిన టమాటా ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో కిలో టమాట ధర రూ.150 నుంచి రూ.200 వరకు పలికింది. గత నెలలో విస్తారంగా కురిసిన వర్షాల కారణంగా గత వారం రోజులుగా టమాటా దిగుబడి పెరిగింది. దీంతో ధరలు క్రమంగా తగ్గుతున్నాయి. హైదరాబాద్‌లోని రైతు బజార్‌లలో కిలో టమాటా గత సోమవారం రూ.63 నుంచి రూ.70 పలికింది. ఇక ఏపీలోని రాయలసీమలోని అనంతపురం, చిత్తూరు, కర్ణాటక నుంచి భారీగా టమాటా దిగుబడి అవుతోంది. తెలంగాణలోనూ టమాటా దిగుబడి పెరిగింది. అంతేకాకుండా రంగారెడ్డి, వికారాబాద్, మెదక్ జిల్లాల నుంచి కూడా టమాటా అధికంగా రవాణా కావడంతో హైదరాబాద్‌లోని వివిధ రైతు బజార్లలో శుక్రవారం మొదటి రకం టమాటా కిలో రూ.30 నుంచి రూ.40 పలికింది.రెండో రకం టమాటా కిలో రూ.21 నుంచి రూ.28 వరకు పలికింది. ఇదే మాదిరి నిన్న గురువారం కూడా టమాటా ధర భారీగా పతనమైంది. మేలి రకం టమాటా కిలో రూ. 50 నుంచి రూ.64 వరకు ధర పలకగా.. రెండో రకం టమాటా కిలో రూ.36 నుంచి రూ.48 వరకు పలికింది. టమాటా దిగుబడి పెరగడంతో టమాటా ధరలు తగ్గాయని, ఇంకా తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా టమాట ధర భారీగా పెరగడంతో అనేక మంది రైతులు టమాటా సాగు చేస్తున్నారు.

## తిరుమల ఘాట్ రోడ్లలో బైకుల నిలిపివేత



ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి: చిరుత దాడిలో చిన్నారి మృతితో టీటీడీ భద్రతా చర్యలు చేపట్టింది. అందులో భాగంగా శనివారం నుంచి ఇకపై - రోజూ సాయంత్రం 6 గంటల నుంచి అలిపిరి నుంచి తిరుమలకు, అక్కడి నుంచి తిరుపతికి రెండు ఘాట్ రోడ్లలో బైకులను నిలిపివేశారు. అకస్మాత్తుగా ఈ నిబంధన అమలు చేయడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడ్డారు. అనంతరం కొంత సడలింపు ఇచ్చి వాహనాలను రాత్రి 7 గంటల వరకు అనుమతించారు.

## తోట రవిని గెలిపించండి: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



వీరులపాడు ఆగస్టు 13 ప్రజాపాలన ప్రతినిధి మండ ల పరిధిలోని దాచవరం గ్రామం నందు సర్పంచ్ ఉప ఎన్నికలలో భాగంగా ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తోట రవి అభ్యర్థిత్వాన్ని ఆమోదించి గె లిపించవలసినదిగా ఎన్నికల ప్రచారంలో స్థానిక తెదే పా నేతలతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారంలో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొ న్నారు

## భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట ఆగస్ట్ 13 ప్రజా పాలన ప్రతినిధిపట్టణం లోని 7వ వార్డ్ తొర్రగుంట పాలెం మొదటి వీధి నందు స్థానిక తెదేపా నేతలతో కలిసి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో శ్రీరాం తాతయ్య ప్రజల వద్దకు వెళ్లా రు ఆయనకు ప్రజలు వారి యొక్క సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముఖ్యంగా తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ని ర్మించిన రోడ్లకు వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీసం డ్రెయిన్లు నిర్మాణం చేయకపోవడం వల్ల ప్ర జలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అదేవి ధం గా త్రాగునీటి సమస్య అధికంగా ఉన్నదని,చిత్తశుద్ధి ఉంటే తక్షణమే డ్రెయిన్లు నిర్మాణం చేపట్టాలని,త్రాగు నీటి సమస్య తీర్చాలని లేనిచో రానున్నది తెలుగు దే శ ప్రభుత్వంమని ప్రజల సమస్యలన్నీ ఖచ్చితంగా ప రిష్కారం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారుఈ కార్య క్రమంలో పట్టణపార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిమైనేని రాధా, , వినయ్, గౌతం, గోపి, గౌస్, రాయపాటి కిరణ్, సురేష్ తదిత రులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్నిప్రారంభోత్సవం చర్చికు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





పల్నాడు జిల్లా .నరసరావుపేట రూరల్. ఆగస్టు 13 (ప్రజాపాలన ప్రతినిధి.): నూతన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభోత్సవ మరియు నూతనంగా నిర్మించనున్న లూథరన్ చర్చి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . రొంపిచర్ల మండలం మాచవరం గ్రామంలో ఎస్సీ కాలనీ మాలపల్లిలో నూతనంగా నిర్మించనున్న లూథరన్ చర్చి భూమి పూజ కార్యక్రమానికి స్థానిక గ్రామ పెద్దలు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు. అనంతరం గ్రామంలో అంగన్వాడి నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, అంగన్వాడి మహిళలు, పోస్టర్లు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య, విద్య రంగాలకు వైసిపి ప్రభుత్వం పెద్ద పీట

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉంది**

**ప్రజారోగ్య సంరక్షణకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది**

**వైఎస్ఆర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి న నరసరావుపేట డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.**





పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 13 (ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా నరసరావుపేట: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందని, వైద్య, విద్య రంగాలకు వైసిపి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని 6వ వార్డు అనగా వెంకట్ రెడ్డి నగర్ లోని రూ 1.06 కోట్ల నిధులుతో అత్యాధునికంగా నిర్మించిన వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డా??గోపిరెడ్డి గారు ప్రారంభించారు. పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను పటిష్ట పరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సదుపాయాలతో పాటు వైద్యాధికారులు, సిబ్బంది తగినంత స్థాయిలో ఉన్నారన్నారు.. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వైద్య , ఆరోగ్య సేవలకు పెద్ద పీట వేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవలు, ఆసుపత్రుల నిర్మాణం చేపట్టి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉందన్నారు. ఇంత వరకు ఏ ప్రభుత్వం చేయలేని సంక్షేమ పథకాలను వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తోందని అన్నారు. ప్రజలంతా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలను అందిపుచ్చుకోవాలన్నారు.నాడు - నేడు పనులతో ప్రభుత్వాసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతులను కల్పిస్తామని పేర్కొన్నారు. పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీని మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. ఆరోగ్య రంగంలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. వైద్య రంగంలోరాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తోందన్నారు. కార్పొరేట్ కు ధీటుగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలను నిర్మిస్తున్నాని చెప్పారు. వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.. 63 రకాల రక్త, ఆరోగ్య పరీక్షలను పిహెచ్‌సీ స్థాయిలో తీసుకొచ్చేందుకు శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో భాగంగా ఆరోగ్య కేంద్రాలకు బయోకెమిస్ట్రీ , ఎలక్ట్రోలైట్ ఎనలైజర్ లాంటి ఆధునిక పరికరాలను ఒక్కొక్కటిగా సమకూరుస్తుంది. నూతనంగా అందిస్తున్న ఈ పరికరాలతో పేద ప్రజలకు 63 రకాల ఆరోగ్య, రక్త పరీక్షలు అందుబాటులోకి రానున్నాయి. ఈ పరీక్షలన్ని ఉచితంగానే ప్రభుత్వాసుపత్రుల్లో లభించనున్నాయి.. వీటికి తోడు ఈ నెలాఖరునాటికి 175 రకాల మందులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాథమిక, పట్టణ ఆసుపత్రుల్లో లభించనున్నాయి. ప్రస్తుతం కేవలం కొన్ని రకాల ఔషధాలు మాత్రమే ఈ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంటున్నాయి. ముఖ్యంగా ఎమర్జెన్సీ మందులు ఇతర ఔషధాలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం ఇప్పుడు తక్షణ చర్యలకు దిగింది. దీంతో ఎమర్జెన్సీ మందులతో పాటు కొన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధుల మందులు కూడా అందుబాటులోకి రానున్నాయి..

**అందుబాటులోకి ముఖ్యమైన పరీక్షలు..**

గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో 63 రకాల వైద్య పరీక్షలు అందుబాటులోకి రానున్నాయి. వీటిలో ముఖ్యంగా సీఆర్ పీ, ఎస్ జిఓటి, ఎస్ జిపిటీ, యుఆర్ఈఏ, హెచ్‌బి, ప్లేట్ లెట్ కౌంట్, సిబిసీ, టోటల్ బ్లడ్ సెల్ కౌంట్ ర్యాండమ్ బ్లడ్ షుగర్, బ్లడ్ యూనియా, హెపటైటీస్, హెచ్ ఐవి, డెంగీ, బ్లడ్ క్లాటింగ్ టైప్ థైరాయిడ్, సీరమ్ ప్రోటీన్ లాంటి ఖరీదైన పరీక్షలు కూడా ప్రజలకు క్లుప్తంగా లభించనున్నాయి అని డా.గోపిరెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ కల్ప శ్రీ , డిఆర్ఓ వినాయక , డిఎంహెచ్ శోభారాణి డిప్యూటీ డిఎంహెచ్ గీతాంజలి , డాక్టర్ గోపిరెడ్డి హర్ష , డాక్టర్ హనుమ , దయానంద , పీహెచ్సీ కాంట్రాక్టర్ మంగపతి రెడ్డి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డ్ ఇన్చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ నవీన్ సమక్షంలో జనసేన మండల మహిళ అధ్యక్షురాలు చల్లా రాజ్యలక్ష్మి, తెదేపాలోకి చేరిక



గోకవరం అక్టోబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి: గోకవరం మండలం జనసేన పార్టీ మహిళ అధ్యక్షురాలు చల్లా రాజ్యలక్ష్మి జనసేన పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమెకు వారు టిడిపి కండువా వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈసందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకులు, ప్రజల కష్టాలు తీర్చగల నాయకులు, ప్రతిక్షణం కష్టసుఖాల్లో పాలుపించుకునే నాయకులు జ్యోతుల నెహ్రూ గారి నాయకత్వంలో పనిచేయాలని ఆయన వల్లే ఈ నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతూనే ఉద్దేశంతో ఆయన నాయకత్వంలో పనిచేయాలని ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని నెహ్రూ గారి గెలుపు కోసం ఇప్పటినుంచి పని చేస్తానని ఆమె అన్నారు. ఈసందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ రోజురోజుకి తెలుగుదేశం పార్టీ ప్రజల్లో ఆదరణ పెరుగుతుంది అనడానికి నిదర్శనం నియోజకవర్గంలో అనేక పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న నాయకులే నిదర్శమని భవిష్యత్తుకి గ్యారంటీ ఇచ్చే నాయకుడు చంద్రబాబు అని ప్రజల్లో విశ్వసనీత పెరిగింది అన్నారు . రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీలో కి అనేకమంది. చేరడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం, జగ్గంపేట మండలాల టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, మారిశెట్టి భద్రం, నియోజవర్గ ప్రచార కమిటీ కన్వీనర్ కొత్త కొండబాబు, టిడిపి సీనియర్ నాయకులు నున్నం రాంబాబు, నియోజకవర్గ తెలుగురైతు అధికార ప్రతినిధి పిల్ల అర్జున్ సారథి (చంటిబాబు) కొత్తపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు దిండి రాజు, టిడిపియువనేత మింది నరేంద్ర, మండల దివ్యాంగుల అధ్యక్షులు అడబాల సింగరయ్య, బలసా సునీల్, రామిశెట్టి సత్యనారాయణ, పల్లపు రెడ్డి ఈశ్వరరావు, ఎస్. ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ బాధితులకు న్యాయం చేయండి: క్రైస్తవ సంఘాలు




ఇబ్రహీంపట్నం ఆగస్టు 13 ప్రజాపాలన ప్రతినిధిక్రై స్తవ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మణిపూర్ ఆదివాసీ కుకీ క్రైస్తవులు పై జరిగిన హింసకాండకు వ్య తిరేకంగా “శాంతి ర్యాలీ “నిర్వహించడం జరిగింది. ఈ శాంతి ర్యాలీ ఎస్. సి కమ్యూనిటీ హాల్ నుండి జాతీ య రహదారి పై వున్న రింగుసెంటర్ వరకు జరిగింది. ర్యాలీలో బహుజన్ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజుపాల్గొని మాట్లాడుతూ, నెలల తరబడి కుకీలపై జరుగుతున్న హింసాత్మాక చర్యల ను నివారించడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫ లం అయ్యాయని, అనేక మంది చనిపోతున్నా, అనేక చర్చిలను ధ్వంసం చేస్తున్న ప్రధాన మంత్రి మౌనం వహించడం శోచనీయమన్నారు.బహుజన సమాజ్ పా ర్టీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ దొండపాటి శామ్యూల్ కుమార్ మాట్లాడుతూ,మణిపూర్ దోషులను వెంటనే శిక్షించాలని, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలనీ, మణిపూర్ బాధితుల కుటుంబా లకు ప్రభుత్వ ఉద్యగాలు కల్పించాలని, విధ్వంసం అ యిన చర్చిలు, గృహాలు ప్రభుత్వం పునర్నిర్మించి ఇ వ్వాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీ లో క్రైస్తవసం ఘాల ప్రతినిధులు ప్రేమదాసు, వందనం దాసు, బి. ఎ స్. పి నాయకులు ఎర్రగుంట బెనర్జీ, గాలంకి వెంకటే శ్వరావు,మంద భిక్షంరాజు, కుక్కమళ్ళ కోటేశ్వరరావు లు పాల్గొన్నారు

## ఈ వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలు మోసపోయాయి జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా కిర్లంపూడిఆగష్టు 13: రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని వైస్సార్సీపీ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల అన్నారు అన్నారు. కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలోతెలుగు మహిళల ఆధ్వర్యంలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. అనంతరం భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి పథకాల కరపత్రాలు మహిళలతో కలిసి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఎన్నికల ముందు బడుగు బలహీన వర్గాల మహిళలకు నలభై అయిదు సంవత్సరాలుకే పెంక్షన్ ఇస్తానని అధికారంలోకి వచ్చాక మోసం చేసిందని, అమ్మ ఒడి ఎంత మంది బిడ్డలు చదువుకుంటే అంతమందికి తల్లుల ఖాతాలో వేస్తానన్న జగన్ అధికారంలోకి వచ్చాక 15 వేలు వేయ్యకుండా కేవలం ఒక్క బిడ్డకు మాత్రమే 13 వేలు వేస్తున్నారని, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి మహిళలను కట్టెల పొయ్యిలతో వంట చేరుకునే పరిస్థితి తెచ్చాడని, పెళ్లి కానుక తీసివేసి ఆడబిడ్డలకు అన్యాయం చేశాడని, మద్యపాన నిషేధం చేస్తానని నమ్మించి మహిళలచే ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక మద్యం అమ్మకాలను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని మద్యం షాపులను 20 సంవత్సరాలకు తాకట్టు పెట్టాడని అన్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వం ఫీజ్ రేయంబర్స్మెంట్ ఇవ్వకపోవడం తో అనేకమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఫెంక్షన్ 3వేలు ఇస్తానని మోసం చేసాడన్నారు. ఆరోగ్యశ్రీ తో అన్నీ రకాల వైద్యం ఉచితంగా చేయిస్తానని నమ్మ బలికి మోసం చేశాడని, పేదలందరికి 25 లక్షల ఇల్లు కట్టిస్తానని మోసం చేసాడన్నారు. డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక కేవలం 30% మందికి మాత్రమే ఇస్తున్నదని, మిగిలిన 70% మంది మహిళలు అసంతృప్తితో ఉన్నారని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం మహిళలను మోసం చేసిన ప్రభుత్వం అని, మహిళలు వైస్సార్సీపీ ప్రభుత్వ దుర్మార్గపు విధానాల పై తిరుగుబాటు చెయ్యాలని నెహ్రూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దాపర్తి సీతారామయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథం, గండే చిన్న తమ్మన్న, గండే చెల్లారావు, బేతాళ నారాయణమూర్తి, ఇంటి చెల్లారావు, ఇంటి తమ్మాజీ, గండే రాయుడు కుంచె శ్రీరామ కొండలరావు,,పోలినాటిధర్మానందకుమారినకిరెడ్డి సూర్యవతిగుమ్మల్ల అనంతలక్ష్మిరాపాక లక్ష్మికడారి లక్ష్మియల్లాటి అమ్మాజీ,గొల్లవిల్లి శ్రీదేవిగెద్దాడ సత్యవేణి,చెక్క మరియమ్మ,గుండుపల్లి సుజాత,గొల్లవిల్లి వరలక్ష్మి తిప్పనసత్యవతి, తదితరులు పాల్గొన్నారు.



## "సలార్" టీం సైలెన్స్ వెనుక కారణం?




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "సలార్" కోసం అందరికీ తెలిసిందే. మరి నీల్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వస్తున్నా ఈ చిత్రంపై భారీ హైప్ ఉండగా రీసెంట్ టీజర్ తో అయితే దానిని మరో స్థాయికి తీసుకెళ్లారు. ఇక ఇదిలా ఉండగా ఈ చిత్రం టీజర్ తర్వాత నుంచి మళ్ళీ మేకర్స్ నుంచి అయితే ఎలాంటి అప్డేట్ లేదు.దీనితో అంతా అవైటెడ్ గా సినిమా ఫస్ట్ సింగిల్ కోసం ఎదురు చూస్తున్నారు కానీ చిత్ర యూనిట్ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు తప్ప అప్డేట్స్ పరంగా ఏమీ యాక్టీవ్ గా లేరు. అయితే ఈ సైలెన్స్ అంతా ఎందుకు అనే ప్రశ్నలు ఇపుడు వస్తున్నాయి. వీటితో మళ్ళీ సినిమా గాని పోస్ట్ పోన్ చేస్తున్నారా అన్నట్టు రూమర్స్ కూడా మెల్లగా స్టార్ట్ అవుతున్నాయి. మరి ఇంత కాలం మైంటెన్స్ చేసిన సైలెన్స్ దేనికోసం అనేది తెలియాల్సి ఉంది.

## 47లో బద్రి హీరోయిన్ కు బిగ్ హిట్



పవన్ కళ్యాణ్ భద్రి సినిమాలో హీరోయిన్ గా చేసిన అమీషా పటేల్ ని అంత ఈజీగా ఎవరూ మరిచిపోరు. ఆమె కెరియర్ ఆరంభంలో భద్రి సినిమాలో నటించి సూపర్ హిట్ అందుకుంది. తరువాత హిందీలో గద్దర్ మూవీతో హిట్ పడటంతో స్టార్ హీరోయిన్ గా మారిపోయి అక్కడ వరుస అవకాశాలతో దూసుకుపోయింది. ఏకంగా దశాబ్ద కాలం స్టార్ హీరోయిన్ గా బాలీవుడ్ లో చక్రం తిప్పింది. తెలుగులో కూడా మధ్యలో మహేష్ బాబుతో నాని, ఎన్టీఆర్ తో నారసింహుడు సినిమాలలో నటించింది. ఈ రెండు డిజాస్టర్ అయ్యాయి. రెండు దశాబ్దాలుగా హీరోయిన్ గా తన ప్రస్తానం కొనసాగిస్తోన్న ఈ అందాల భామ లేటు వయస్సులో ఇన్ స్టాగ్రామ్ లో హాట్ బాంబ్ గా మారిపోయింది. కుర్ర హీరోయిన్స్ కి పోటీ ఇస్తూ అందాల ప్రదర్శనలో ఎలాంటి హద్దులు పెట్టుకోకుండా తనని తాను షోకేస్ చేసుకుంటోంది. 47 ఏళ్ళ వయస్సులో వన్నె తగ్గని అందాలతో అమీషా పటేల్ చేసే గ్లామర్ షోకి విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. ఇంత వయస్సు వచ్చిన ఆమె ఇంకా పెళ్లి చేసుకోలేదు. నటిగానే కెరియర్ ని మరింత బిల్డ్ చేసుకునే పనిలో ఉన్నారు. తాజాగా గద్దర్ కి సీక్వెల్ గా వచ్చిన గద్దర్ 2తో ఆమె మళ్ళీ హీరోయిన్ గా ప్రేక్షకుల ముందుకి వచ్చింది. ఈ సినిమాలో సన్నీడియోల్ హీరో. 2001లో లవ్ అండ్ యాక్షన్ మూవీగా గద్దర్ వచ్చింది. దానికి సీక్వెల్ గానే గద్దర్ 2 తాజాగా రిలీజ్ అయ్యింది. మొదటి సినిమా హిట్ కారణంగా సీక్వెల్ పైన మంచి హైప్ ఉంది. దీంతో అవుట్ డేటెడ్ యాక్టర్స్ అయిన కూడా మొదటి రోజు ఈ చిత్రం ఏకంగా 40 కోట్లు కలెక్ట్ చేసింది.


అయితే ఈ సినిమా కథ, కథనం కూడా రొటీన్ స్టైల్ లో ఉందనే మాట వినిపిస్తోంది. వీకెండ్ మూడు రోజులు ఈ చిత్రానికి కొంత వరకు ఆదరణ వస్తుందని భావిస్తున్నారు. ఈ మూవీ హిట్ అయితే మాత్రం అమీషా పటేల్ కి మళ్ళీ నటిగా అవకాశాలు పెరిగే ఛాన్స్ అయితే ఉంది. హీరోయిన్ గా కాకపోయిన మంచి ప్రాధాన్యత ఉన్న పాత్రలు దొరుకుతాయి. మరి అమీషా పటేల్ కి గద్దర్ 2 ఏ విధంగా ఉపయోగపడుతుందనేది చూడాలి.

## "బిగ్ బాస్" హౌస్.."గుంటూరు కారం"..!




ప్రస్తుతం మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల అలాగే మరో షైనింగ్ హీరోయిన్ మీనాక్షి చౌదరిలు నటిస్తున్న సాలిడ్ మాస్ ఎంటర్టైనర్ చిత్రమే "గుంటూరు కారం". మరి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఈ చిత్రం మళ్ళీ రీస్టార్ట్ కానుండగా మరో ఊహించని వార్త అయితే ఈ చిత్రం నుంచి ఇప్పుడు వైరల్ గా మారింది.ఇప్పటికే గడిచిన ఈ కొన్ని నెలల్లో ఒకోసారి ఒకోకరు సినిమా నుంచి బయటకి వెళున్నట్టుగా వార్తలు బయటకి వచ్చాయి. అయితే వీరిలో పూజా హెగ్డే బయటకి వెల్లిన వార్తలు అధికారికం కాగా వీరితో పాటుగా సినిమాటోగ్రాఫర్ అలాగే కూడా తప్పుకున్న వార్తలు బయటకి వచ్చాయి.అయితే లేటెస్ట్ గా ప్రముఖ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లు కూడా ఇపుడు సినిమా నుంచి బయటికి వచ్చారని కొన్ని రూమర్స్ బయటికి రావడంతో ఇది గుంటూరు కారం సినిమా షూటింగ్ లా లేదు ఏదో బిగ్ బాస్ షో లో ఒకో వీక్ ఎలిమినేషన్ అవుతున్నట్టుగా ఇలా వెల్లిపోతున్నారు ఏంటి ఒకోకరు అని సోషల్ మీడియాలో కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ రూమర్స్ ప్రస్తుతానికి అనధికారికం కావున అధికారిక క్లారిటీ వస్తే కానీ నిజం ఏంటి అనేది తెలీదు.

## వరుణ్ తేజ్, లావణ్య పెళ్లి.. మరో ట్విస్ట్?



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి ప్రేమించుకొని పెళ్లి పీటలు ఎక్కడానికి రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి ఎంగేజ్మెంట్ హైదరాబాద్ లో జరిగింది. కుటుంబం సభ్యుల సమక్షంలోనే ఎంగేజ్మెంట్ నిర్వహించారు. ఇద్దరు ప్రస్తుతం ఉన్న సినిమాలు పూర్తయిన వెంటనే పెళ్లి జరుగుతుందని ప్రచారం నడిచింది. అలాగే ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లాన్ చేసుకున్నట్లు గతంలోనే క్లారిటీ ఇచ్చారు. వెన్యూ కూడా ఖరారు చేసి ఆగష్టు 24, 25 తేదీలలో పెళ్లి ఉంటుందని ప్రకటించారు. అయితే పెళ్ళికి ఇంకా చాలా తక్కువ సమయం ఉంది. కానీ మెగా ఫ్యామిలీలో ఎలాంటి హడావిడి లేదు. అందరూ సైలెంట్ గా ఎవరి యాక్టివిటీస్ లో వారు బిజీగా ఉన్నారు. వరుణ్ తేజ్ గాండీవదారి అర్జున మూవీ రిలీజ్ కి రెడీ అవుతోంది. నిజానికి మెగా ఫ్యామిలీలో పెళ్లి వేడుక చాలా గ్రాండ్ గా ప్లాన్ చేసుకుంటారు. అది కూడా డెస్టినేషన్ వెడ్డింగ్ కాబట్టి కచ్చితంగా సందడి ఉంటుంది. పెళ్లికి పది రోజుల ముందు నుంచి సంప్రదాయం పెళ్లి తంతు మొదలవుతుంది. పెళ్లి శుభలేఖలు కూడా ఈపాటికే ముందించేసి ఉండాలి. అయితే ఇవేమీ కూడా ప్రస్తుతం కనిపించడం లేదు. దీంతో వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి పెళ్లి వాయిదా పడిందని అందరూ భావిస్తున్నారు. అధికారికంగా మెగా ఫ్యామిలీ నుంచి ఎలాంటి క్లారిటీ రాకపోయిన కూడా ప్రస్తుత వాతావరణం చూస్తుంటే అలానే కనిపిస్తోంది. అటు లావణ్య త్రిపాఠి ఫ్యామిలీ నుంచి కూడా ఎలాంటి స్పందన లేదు. పెళ్లి డేట్ ఫిక్స్ చేసిన కూడా నిహారిక విడాకులు అయిన కొద్ది రోజులకే మరల ఈ సెలబ్రేషన్ అంటే బాగుండదు అని భావించి నాగబాబు అభ్యర్ధన మేరకు పెళ్లి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. నిహారిక ప్రస్తుతం విడాకుల డిప్రెషన్ నుంచి బయటకొచ్చే పనిలో ఉంది. దానికోసం ఫ్రెండ్స్ తో కలిపి వెకేషన్స్ కి వెళ్తూ కంప్లీట్ గా ఆ మూడ్ నుంచి బయటపడాలని భావిస్తోంది. మెగా ఫ్యామిలీ కూడా నిహారికకి మానసిక స్థైర్యం ఇస్తున్నారు. కంప్లీట్ గా విడాకుల మూడ్ నుంచి ఫ్యామిలీ మొత్తం బయటకొచ్చాక టైం చూసుకొని పెళ్లి డేట్ ఫిక్స్ చేయాలని అనుకుంటున్నారంట. అందుకే ప్రస్తుతం అనుకున్న డేట్స్ క్యాన్సిల్ చేసి పెళ్లి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. లావణ్య, వరుణ్ తేజ్ కూడా దీనికి సమ్మతించినట్లు టాక్.

## అనిల్ సుంకర.. ఎన్ని డిజాస్టర్స్ అంటే..



టాలీవుడ్ లో నిర్మాతలుగా సక్సెస్ ఫుల్ కెరియర్ ని కొనసాగించడం అందరికి సాధ్యం కాదు. ఇక్కడ వచ్చే నష్టాలని తట్టుకొని నిలబడాలి. ఒక సినిమా సూపర్ హిట్ అయ్యి మంచి లాభాలు తీసుకొస్తే వెంటనే రెండు మూడు సినిమాలు ఫ్లాప్ అయ్యి కోట్లలో నష్టపోవాల్సి వస్తుంది. అయితే లెక్కలు సరిచేసుకుంటూ అన్ని రకాల బడ్జెట్ లలో సినిమాలు చేస్తూ వెళ్తే ఎక్కువ కాలం లీడ్ చేయవచ్చని దిల్ రాజు ప్రూవ్ చేశారు. అలాగే రామానాయుడు, అల్లు అరవింద్ లాంటి వారు స్టార్ ప్రొడ్యూసర్స్ గా ఇప్పటికి కొనసాగుతున్నారు. అశ్వినీదత్ లాంటి స్టార్ నిర్మాత నష్టాల నుంచి గట్టెక్కడానికి కొన్నేళ్లు సినిమాలు చేయలేదు. ఇప్పుడు అనిల్ సుంకర గురించి మాట్లాడుకుంటే బాద్ షా సినిమాతో సినీ నిర్మాతగా తన కెరియర్ స్టార్ట్ చేశారు. స్టార్ హీరోలతో ఓ వైపు మూవీస్ చేస్తూనే మరో ఎండ్ లో లో బడ్జెట్ సినిమాలు కూడా చేస్తూ స్టార్ ప్రొడ్యూసర్ గా ఎదిగారు. కెరియర్ లో చాలా ఫ్లాప్ సినిమాలు పడిన కూడా భారీగా నష్టాలు మాత్రం తీసుకురాలేదు. అయితే గత రెండేళ్లలో అనిల్ సుంకర నుంచి నాలుగు డిజాస్టర్స్ వచ్చాయి. చివరిగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో సరిలేరు నీకెవ్వరూ సినిమాతో హిట్ కొట్టిన అనిల్ సుంకర తరువాత అల్లరి నరేష్ బంగారు బుల్లోడుతో డిజాస్టర్ పర్వం స్టార్ట్ అయ్యింది. వెంటనే మహా సముద్రం రూపంలో బిగ్గెస్ట్ డిజాస్టర్ ఖాతాలో పడింది. ఈ సినిమా భారీ లాస్ ని అందించింది. ఈ ఏడాది అఖిల్ ఏజెంట్ సినిమా అయితే అనిల్ సుంకరని కోలుకోలేని విధంగా దెబ్బతీసింది. ఈ చిత్రంతో ఏకంగా 50 కోట్ల వరకు ఆయన నష్టపోయారు. పెట్టిన పెట్టుబడిలో 10 శాతం కూడా రికవరీ రాలేదు. ఆ స్థాయిలో ఏజెంట్ నిర్మాతని దెబ్బతీసింది. మెగాస్టార్ భోళా శంకర్ సినిమాతో కోలుకుంటానని అనిల్ సుంకర హోప్ తో ఉన్నారు.

## మిలియన్ డాలర్ ప్రశ్నగా చిరు నెక్స్ట్!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం "భోళా శంకర్" తో ఈ ఏడాదిలో మరోసారి ఆడియెన్స్ ని పలకరించిన సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రం అయితే అనుకున్న రేంజ్ లో సక్సెస్ ని అందుకునేలా లేదు. అయితే ఈ చిత్రం పక్కన పెడితే ఇక నెక్స్ట్ మెగాస్టార్ నుంచి ఏ ప్రాజెక్ట్ అధికారికంగా అనౌన్స్ చేస్తారు అనేది ఇప్పుడు అందరిలో ఆసక్తిగా మారింది. మళ్ళీ మెగాస్టార్ ఓ రీమేక్ తోనే వస్తారా లేక ప్రెజెంట్ ట్రెండ్ ఎదురు చూస్తున్న స్ట్రైట్ సబ్జెక్ట్ తో వస్తారా అనేది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. దీనితో ఈ ఒక్క విషయంలో మాత్రం మెగా ఫ్యాన్స్ సహా మూవీ లవర్స్ కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి దీనిపై అయితే ఓ క్లారిటీ మెగాస్టార్ బర్త్ డే నాటికి వచ్చే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. మరి ఈ ఆగస్ట్ 22కి మెగాస్టార్ ఫ్యాన్స్ కి ఎలాంటి అప్డేట్ ఇస్తారో వేచి చూడాలి.

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.